

RNI NO: TEL/TEL/2009/28544

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

# పీపుల్స్ డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

సంపుటి : 18 | సంచిక : 152 | Vol : 18 | Issue : 152

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

వరంగల్, బుధవారం 12 ఆగస్టు 2026
Warangal, Wednesday 12 August 2026

పేజీలు : 08 | వెల రూ : 4-00

Pages : 08 | Price : 4-00

Published From Warangal : Circulated in Hyderabad, Rangareddy, Warangal, Khammam, Nalgonda, Medak, Karimnagar, Nizamabad & TG All Districts



WANTED

పీపుల్స్ డైరీ దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

సెంటర్లు
- హనుమకొండ
- కరీంనగర్
- భూపాలపల్లి
- పెద్దపల్లి/రామగుండం
- జనగామ
- మహబూబాబాద్
- హైదరాబాద్
- నిజామాబాద్

Cell : 9493019044
9618509859



www.epaper.
peoplesdairynews.com
www.peoplesdairynews.com




## కాక్రోచ్ కొత్తపోరు

**ఆగస్టు 15 నుంచి మరో ఉద్యమానికి శ్రీకారం**

**పల్లె బడుల నిరాదరణపై విప్పనున్న గళం..**

**పీపుల్స్‌డైరీ–న్యూఢిల్లీ :** స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావొస్తున్నా, నేటికీ గ్రామాల్లోని బడి పిల్లలకు కనీస మౌలిక సదుపాయాలు అందకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. కొత్త పార్లమెంటు భవనాలు, రాజప్రాసాదాలు రూపుదిద్దుకుం టున్న దేశంలో.. మన పల్లెల్లోని పాఠశాలలు మాత్రం నేటికీ నిరాదరణకు గురవుతుండటంపై గొంతుక విప్పాయి యువత బృందాలు. గ్రామీణ విద్యార్థుల భవిష్యత్తును మార్చేందుకు కాక్రోచ్ జనతా పార్టీ' వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే ఒక భారీ జాతీయ ఉద్యమానికి శ్రీకారం చుడుతున్నట్టు ప్రకటించారు. ఈ ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా పల్లె బడుల పునర్నిర్మాణ ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

(మిగతా 2లో...)



## ఆగస్టులో అన్నదాతకు ఊరట

- అయినా వెంటాడుతున్న ఎల్‌నినో భయం
- మళ్లీ పుంజుకుంటున్న రుతుపవనాలు
- కేంద్రం తాజా రిపోర్ట్..!

**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** భారత్ పై ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో ఎల్ నినో ప్రభావం తీవ్రంగానే పడింది. ఇప్పటికే ఖరీఫ్ పంటలు వేసేసి రైతులు సేద తీరాల్సిన వేళ.. ఇంకా ఎల్ నినో ముప్పు భయపెడుతూనే ఉంది. దీంతో ఇక ఈ వర్షాకాలంలో వర్షాలు లేవనే అంచనాలకు వచ్చేస్తున్న రైతులకు తాజాగా మారుతున్న పరిణామాలు ఊరట కలిగించేలా ఉన్నాయి. దేశంలో రుతుపవనాలు మళ్లీ పుంజుకోవడంతో వ్యవసాయ రంగానికి భారీ ఊరట లభిస్తోంది. అయినా త్వరలో ఎల్ నినో ముప్పు పొంచి ఉంది.

ఆగస్టు మొదటి వారంలో కురిసిన అసాధారణ భారీ వర్షాలు దేశవ్యాప్తంగా వర్షపాత లోటును 11 శాతానికి తగ్గించాయని కేంద్రం వెల్లడించింది. దీంతో వెనుకబడిన ఖరీఫ్ సాగు పనులు మళ్లీ ఊపందుకున్నాయి. దేశంలోని పన్నెండుకు పైగా రాష్ట్రాల్లో కురిసిన భారీ వర్షాలు సాధారణ సాగుపై నెలకొన్న ఆందోళనలను తొలగించి, రైతుల్లో కొత్త

(మిగతా 2లో...)



## అడవుల అంచున ఆర్తనాదాలు

- మధ్యప్రదేశ్‌లో మనిషి వర్సెస్ మృగాలు
- 8 నెలల్లోనే 50 మంది పౌరులు, 45 పులులు మృతి!
- తీవ్రమవుతున్న మానవ-వన్యప్రాణి సంఘర్షణ
- పెరిగిన మృగాలు... తగ్గిన అడవి
- పులులతో పాటు అడవిపందులు, ఎలుగుబంట్లు, ఏనుగుల దాడిలో మరణాలు
- గత ఐదేళ్లలో 406 మంది మృతి.. వేలాది మందికి గాయాలు

2లో



## మూడుముళ్ల బంధానికి ముప్పు!

- కుటుంబాలను దహిస్తున్న కామాగ్ని
- తగ్గేదేలే అంటున్న కొందరు మహిళలు...
- మొగుడు వద్దు... ప్రియుడే ముద్దు...
- వివాహేతర సంబంధం మోజులో జీవితాలు నాశనం
- ఇటీవల కాలంలో పెరుగుతున్న మహిళల అనైతిక బంధాలు..
- భర్త, కుటుంబ సభ్యులను చంపేందుకు వెనుకాడని వైనం...
- పసిప్రాణాలపై తీవ్ర ప్రభావం...

2వ పేజీలో..

## ప్లాస్టిక్ నోట్లకు కేంద్రం ఆమోదం

- కరెన్సీ వాడకంలో త్వరలోనే విప్లవాత్మక మార్పు
- మార్కెట్‌లోకి తొలివిడతగా రూ.10, 20 నోట్లు

**పీపుల్స్‌డైరీ–న్యూఢిల్లీ :** దేశంలో కరెన్సీ వాడకంలో త్వరలోనే ఒక విప్లవాత్మక మార్పు రాబోతోంది. మనం రోజువారీ లావా దేవీల్లో వాడే పేపర్ నోట్లకు బదులుగా పాలిమర్ నోట్లను తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. తొలి విడతగా రూ.10, రూ.20 నోట్లను మార్కెట్లోకి తీసుకొచ్చి నాణ్యత, మన్నికను పరిశీలించనున్నారు. లోక్ సభ, రాజ్యసభ వేదికగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ కీలక విషయాన్ని వెల్లడించారు. దీనితో పాటు దేశంలో ద్రవ్యోల్బణం, పన్నుల తగ్గింపు, పెట్రోల్ సరసమైన ధరలు,

(మిగతా 2లో...)



## ప్రాణనష్టం నివారిద్దాం..

- చాపకిందనీరులా కిడ్నీ వ్యాధులు...
- పార్లమెంటరీ కమిటీ కీలక సిఫారసు
- ప్రతిఒక్కరు ఆరు నెలలకోసారి కిడ్నీ పరీక్షలు చేయించుకోవాల్సిందే...
- నిరుపేదలకు ఉచితంగా పరీక్షలు, వైద్యం అందించాలి

**పీపుల్స్‌డైరీ–న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా మూత్రపిండాల వ్యాధులు చాపకింద నీరులా విస్తరిస్తున్న తీరుపై పార్లమెంటరీ స్థాయీ సంఘం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. యువతలో సైతం ఈ మహమ్మారి వేగంగా ప్రబలుతున్న నేపథ్యంలో.. భవిష్యత్తులో జరగబోయే ప్రాణ నష్టాన్ని నివారించేందుకు కేంద్ర ప్రభుత్వానికి కీలక సిఫారసులు చేసింది. దేశంలో 20 ఏళ్ల వయసు నిండిన ప్రతీ పౌరుడూ విధిగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి కిడ్నీ పనితీరు పరీక్షలు చేయించుకునేలా తక్షణమే

(మిగతా 2లో...)



## మార్గం సుగమం..

- హైదరాబాద్-బెంగళూరు హైవే విస్తరణపై అప్‌డేట్
- రూ.5 వేల కోట్లతో 6 లైన్లుగా విస్తరణ
- టోల్ వసూళ్లలోనూ కొత్త టెక్నాలజీ

**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** హైదరాబాద్–బెంగళూరు జాతీయ రహదారిలో భాగంగా హైదరాబాద్ నుంచి కర్నూలు వరకు రహదారి విస్తరణకు ఎట్టకేలకు మార్గం సుగమమైంది. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ కీలక ప్రాజెక్టుపై జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఉన్న 176.37 కిలోమీటర్ల నాలుగు లేన్ల రహదారిని ఆరు లేన్ల యాక్సెస్ కంట్రోల్డ్ హైవేగా అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. సుమారు రూ.5 వేల కోట్ల ప్రాథమిక అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టును బ్రౌన్‌ఫీల్డ్ విధానంలో చేపట్టనున్నారు.

హైదరాబాద్ శంషాబాద్ విమానాశ్రయం సమీపంలోని కొత్తూరు నుంచి కర్నూలు వరకు రహదారి విస్తరణకు సంబంధించిన అలైన్‌మెంట్‌ను ఎన్‌హెచ్‌ఏఐ ఇప్పటికే రూపొందించి కేంద్రానికి పంపినట్లు సమాచారం. ప్రాజెక్టు సమగ్ర నివేదిక కూడా తుది దశకు చేరుకున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. సెప్టెంబర్ చివరి వారంలో కేంద్రానికి డీపీఆర్ సమర్పించే అవకాశం ఉంది. అనంతరం పరిపాలనా అనుమతులు, టెండర్ ప్రక్రియ పూర్తయితే నిర్మాణ పనులకు మార్గం సుగమం కానుంది. అయితే టెండర్ల దశకు చేరుకునే సమయానికి నిర్మాణ వ్యయం మరింత పెరిగే అవకాశముంది. ఈ హైవేలో టోల్ వసూళ్ల విధానంలోనూ కొత్త సాంకేతికతను ఉపయోగించ నున్నారు. మూడు టోల్ (మిగతా 2లో...)



## వందేభారత్ అవార్డుకు జర్నలిస్టు బండి కుమార్

- సంచలనాత్మక కథనాలకు కేరాఫ్..
- నాడు డాక్టరేట్, నంది అవార్డు.. నేడు వందే భారత్ అవార్డు..
- వెల్లువెత్తుతున్న అభినందనలు..
- ప్రస్తుతం 'పీపుల్స్‌డైరీ' ఖమ్మం ప్రతినిధిగా విధులు

2లో



# మూడు ముళ్ల బంధానికి ముప్పు



**మేడ్చల్ (పీపుల్స్ డైరీ) :** వివాహం.. ఒకరోజు వేడుక కాదు. అగ్నిసాక్షిగా ఒక జీవితానికి ఇచ్చే మాట. ఎన్నో కష్టాలు, కన్నీళ్లు, సంతోషాలు, జ్ఞాపకాలతో ఏండ్ల తరబడి నిర్మించబడిన బంధం అది. చివరి వరకు ఒకరికొకరు తోడుండాల్సిన పవిత్ర బంధం మధ్యలోనే గాడితప్పుతోంది. కొత్త పరిచయాలు, ఆకర్షణలు, శారీరక సుఖాల కోసం కొందరు మహిళలు తహతహలాడుతున్నారు. గతంలో ఇలాంటి వివాహేతర బంధాల జోలికి వెళ్లేందుకు మహిళలు భయపడే పరిస్థితి ఉండగా, మహిళలకన్నా పురుషులు కొంత దూకుడుగా ఉండేవారు. కానీ ప్రస్తుత ఆధునిక పరిస్థితుల్లో పురుషులను మించి మహిళలే వివాహేతర బంధాలపై మోజు పెంచుకుంటున్నారు. అంతటితో ఆగకుండా కట్టుకున్న భర్తను, పిల్లలను సైతం చంపేస్తున్న ఘటనలు తరచూ చూస్తున్నాం.. గత దశాబ్దం క్రితం వరకు చూడని భయంకరమైన ఘటనలకు మహిళలు పాల్పడడం సమాజాన్ని ఆందోళనకు గురిచేస్తోంది.

ముఖ్యంగా సెల్‌ఫోన్లు, సోషల్‌మీడియా ప్రభావంతో కళ్లముందు కన్పిస్తున్న రంగుల ప్రపంచంలో ఎన్నో పరిచయాలు ఊరిస్తున్నాయి. అలా మొదలవుతున్న పరిచయాలు పవిత్ర బంధాన్నే ప్రశ్నార్థకం చేస్తున్నాయి.

**మాయ చేసే మాటలు.. మారిపోయే మనసులు!**

తమను ఎవరూ అర్థం చేసుకోవడం లేదనే భావనలో ఉన్నప్పుడు కొత్తగా పరిచయమైన వ్యక్తి చూపించే శ్రద్ధ, చెప్పే మాటలు ఎంతో ప్రత్యేకంగా అనిపించవచ్చు. అదే సమయంలో ఇంట్లో ఉన్న చిన్నచిన్న సమస్యలు పెద్దవిగా కనిపించవచ్చు. కానీ కొత్త పరిచయం నిజంగా జీవితాంతం తోడుంటుందా? లేక సమస్యల నుంచి తాత్కాలికంగా తప్పించుకునే భావోద్వేగమా? అనే ప్రశ్నను ప్రతి ఒక్కరూ తమను తాము ప్రశ్నించుకోవాలి.

**దెబ్బ తగిలేది దంపతులకే కాదు.. పిల్లలకూ!**

భార్యాభర్తల మధ్య బంధం తెగిపోతే దాని ప్రభావం పిల్లలపై తీవ్రంగా పడుతుంది. తల్లిదండ్రుల మధ్య గొడవలు, విడిపోవడం, కుటుంబ వాతావరణంలో మార్పులు.. పిల్లల్లో అభద్రత, ఆందోళనకు కారణమవుతాయి. తల్లిదండ్రుల నిర్ణయాలకు పిల్లలు బాధ్యులు కాదు. కానీ ఆ నిర్ణయాల పరిణామాలను మాత్రం వారు ఎదుర్కోవాల్సి వస్తుంది.

**దశాబ్దాల బంధాన్ని, రోజుల పరిచయంతో కొలవొద్దు!**

ఏళ్లుగా కలిసి జీవించిన వ్యక్తిలో లోపాలు కనిపించడం సహజం. అదే సమయంలో కొత్త వ్యక్తిలో మంచివే కనిపించడం కూడా సహజమే. కానీ అది నిజమైన అనుకూలతకు హామీ కాదు. ఒక కుటుంబాన్ని వదిలే నిర్ణయం తీసుకునే ముందు భావోద్వేగంతో కాదు.. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఆలోచించాలి.

**సమస్య ఉంటే మాట్లాడండి.. పారిపోవద్దు!**

దాంపత్యంలో సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించుకునే మార్గాలు ఉన్నాయి. పరస్పరం మాట్లాడుకోవడం, నమ్మకమైన కుటుంబ సభ్యుల సహాయం తీసుకోవడం, అవసరమైతే కౌన్సెలింగ్ తీసుకోవడం వంటి మార్గాలను ప్రయత్నించవచ్చు.

అయితే హింస, వేధింపులు లేదా భద్రతకు ముప్పు ఉన్న సందర్భాల్లో మాత్రం కేవలం కుటుంబం కోసం బాధను భరించాల్సిన అవసరం లేదు. ముందుగా భద్రతను కాపాడుకుని, విశ్వసనీయుల సహాయం తీసుకోవాలి.

కానీ క్షణిక భావోద్వేగానికి కొత్త వ్యక్తులకు జీవితాన్ని అప్పగించకూడదు!

- కుటుంబాలను దహిస్తున్న కామాగ్ని
- తగ్గేదేలే అంటున్న కొందరు మహిళలు...
- మొగుడు వద్దు... ప్రియుడే ముద్దు...
- వివాహేతర సంబంధం మోజులో జీవితాలు నాశనం
- ఇటీవల కాలంలో పెరుగుతున్న మహిళల అనైతిక బంధాలు..
- భర్త, కుటుంబ సభ్యులను చంపేందుకు వెనుకాడని వైనం...
- పసిప్రాణాలపై తీవ్ర ప్రభావం...

నేటి రోజుల్లో ప్రియుడు మోజులో పడి వివాహితులు తమ భర్తలనే కాకుండా తమ కడుపులో పుట్టిన బిడ్డలను సంతోషం కోసం చంపిన చంపుతున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి. దీనివల్ల కుటుంబం చిన్న బిన్నం అవడం పిల్లలు అనాధగా మారుతున్న వైనం ఐదు నిమిషాల సుఖం కోసం సుఖ సంతోషాలతో తన కుటుంబంపై ఎన్నో ఆశలు పెట్టుకొని నిరంతరం కష్టపడుతున్న వారిని వారి నిండు జీవితాన్ని వారి కామం కోసం కడతేరుస్తున్న కొంతమంది తీరుపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# వందే భారత్ అవార్డుకు జర్నలిస్టు డాక్టర్ బండి కుమార్ ఎంపిక..



ఖమ్మం, ఆగష్టు 11 (పీపుల్స్‌డైరీ) : ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ బండి కుమార్ వందే భారత్ జాతీయ అవార్డుకి ఎంపిక య్యారు.. సీనియర్ జర్నలిస్టు డాక్టర్ బండి కుమార్ గత 13 సంవత్సరాలుగా వివిధ ఛానెల్స్, పత్రికల్లో, వివిధ హెదాల్లో జర్నలిస్ట్‌గా పనిచేస్తు న్నారు. అనేక అంశాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, అదేవిధంగా ప్రజా సమస్యలను వెలికి తీస్తూ ప్రభుత్వాల ద్వారా వాటిని పరిష్కరించేం దుకు విశేషంగా కృషి చేస్తున్నారు. ఈ విధంగా సమాజానికి సేవచేస్తూ సీనియర్ జర్నలిస్ట్‌గా పనిచేస్తున్నందుకు అతని సేవలను గుర్తించి ఈ నెల ఆగష్టు 15వ తేదీన శనివారం రోజున హైదరాబాద్ రవీంద్ర భారతి లోని పైడి జయరాజు ప్రివ్యూ థియేటర్ 2వ అంతస్థు లో జరిగే వందే భారత్ అవార్డు పురస్కారం కార్యక్రమంలో ప్రముఖ సినీ గీత రచయిత జాతీయ అవార్డు గ్రహీత సుద్దాల అశోక్ తేజ, ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు చేతుల మీదుగా ప్రధానం చేస్తున్నారు. సీనియర్ జర్నలిస్టు డాక్టర్ బండి కుమార్ "పీపుల్స్ డైరీ" దినపత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధిగా ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్నారు. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అనేక సంచలనాత్మక కథనాలను అందించారు. ఎక్కడ అవినీతి, అక్రమాలు చోటుచేసుకున్నా ఎలాంటి శక్తుల ఒత్తిళ్లకు లొంగకుండా నిర్భయంగా వార్తలు అందించడంలో దిట్ట... జర్నలిజం వృత్తినే శ్వాసగా... నైతిక విలువలను పాటిస్తూ పేదల పక్షాన నిలువడం, అన్యాయాన్ని ఎదురించడం లక్షణం.. అక్రమార్కుల బెదిరింపులకు వెరువకుండా, అక్రమ కేసులకు సైతం భయపడకుండా ఎంచుకున్న దారిలో దూసుకెళ్తూ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఎందరో జర్నలిస్టులకు స్పూర్తిదాయకంగా నిలుస్తున్నారు. వందే భారత్ జాతీయ అవార్డు రావడం పట్ల స్థానిక సీనియర్ జర్నలిస్టులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు అభినందనలు తెలుపుతూ సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ బండి కుమార్ మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నారు.


# అడవుల అంచున ఆర్తనాదాలు

- మధ్యప్రదేశ్‌లో మనిషి వర్సెస్ మృగాలు
- పెరిగిన మృగాలు... తగ్గిన అడవి
- 8 నెలల్లోనే 50 మంది పౌరులు, 45 పులులు మృతి!
- తీవ్రమవుతున్న మానవ-వన్యప్రాణి సంఘర్షణ
- పులులతో పాటు అడవిపందులు, ఎలుగుబంట్లు, ఏనుగుల దాడిలో మరణాలు
- గత ఐదేళ్లలో 406 మంది మృతి.. వేలాది మందికి గాయాలు

**పీపుల్స్‌డైరీ-వెబ్‌డెస్క్ :** దేశంలోనే అత్యధిక పులులు, చిరుతపులులు ఉన్న రాష్ట్రంగా గుర్తింపు పొందిన మధ్యప్రదేశ్ ప్రస్తుతం ఊహించని మానవ, వన్యప్రాణి సంఘర్షణను ఎదుర్కొంటోంది. జంతువుల సంరక్షణలో సాధించిన విజయాల వెనుక ఒక తీవ్ర విపత్తు దాగి ఉందనే విషయాన్ని తాజా గణాంకాలు తేటతెల్లం చేస్తున్నాయి. 2026 సంవత్సరం మొదటి ఎనిమిది నెలల వ్యవధిలోనే రాష్ట్రవ్యాప్తంగా వన్యప్రాణుల దాడిలో కనీసం 50 మంది పౌరులు తమ ప్రాణాలను కోల్పోగా.. ఇదే సమయంలో 45కి పైగా పులులు కూడా మృత్యువాత పడ్డాయి. సంరక్షణ చర్యలు ఫలిస్తున్నప్పటికీ.. మనుషులు, క్రూరమృగాల మధ్య ప్రాణాంతక ఘర్షణలు తీవ్రరూపం దాల్చడం ఆందోళన కలిగిస్తోంది.

మధ్యప్రదేశ్ అటవీ శాఖ లెక్కల ప్రకారం ఈ ఏడాది నమోదైన మరణాల్లో పులుల దాడి వల్లే అత్యధిక నష్టం జరిగింది. మొత్తం 50 మంది బాధితులలో 22 మంది పులుల దాడిలో, ఎనిమిది మంది అడవి పందుల దాడిలో, ఏడుగురు ఏనుగుల దాడిలో, నలుగురు ఎలుగుబంట్ల దాడిలో చనిపోగా.. ఒకరు చిరుత పులి దాడిలో ప్రాణాలు కోల్పోయారు. బాధితుల్లో 16 మంది మహిళలు, బాలికలు కాగా మిగిలినవారు పురుషులు, బాలురు ఉన్నట్లు తేలింది. మార్చి, ఏప్రిల్, మే నెలల వ్యవధిలోనే ఏకంగా 30 మరణాలు సంభవించాయి. గిరిజనులు, గ్రామస్థులు తునికి ఆకులు, విప్ప పూలు సేకరించడానికి అడవుల్లోకి వెళ్లే సమయంలోనే ఈ దాడులు ఎక్కువగా జరిగాయి. సెలోని కేంద్రంగా ఉన్న ప్రసిద్ధ మహాకోశల్ అటవీ ప్రాంతంలో అత్యధికంగా 14 మంది, బాంధవ్‌గఢ్ టైగర్ రిజర్వ్ పరిసరాల్లో ఏడుగురు పులుల బారిన పడి మరణించారు. ఛత్తీస్‌గఢ్ సరిహద్దు జిల్లాలైన అనుప్పూర్, సిద్ధి, షాడోల్‌లలో ఏనుగులు, ఎలుగుబంట్ల దాడులు ఎక్కువగా నమోదు అయ్యాయి.

గత ఐదేళ్ల కాలంలో అంటే 2020-21 నుంచి 2024-25 వరకు వన్యప్రాణుల దాడిలో 406 మంది ప్రాణాలు కోల్పోగా.. 5,804 మంది గాయపడ్డారు. 72,627 పశువులు మృతి చెందాయి. ఈ ఐదేళ్లలో ప్రభుత్వం పరిహారంగా రూ.88.38 కోట్లకు పైగా చెల్లించగా.. ఒక్క 2024-25లోనే దాదాపు రూ.20.05 కోట్లు పరిహారం చెల్లించింది. అయినప్పటికీ.. మరణాల సంఖ్య మాత్రం తగ్గడం లేదు. నివాస ప్రాంతాలు, వ్యవసాయ పొలాలు, రహదారులు అడవుల సరిహద్దుల్లోకి విస్తరించడం, అడవి ఉత్పత్తుల కోసం గ్రామస్థులు సరిహద్దులకు వెళ్లడమే ఈ ఘర్షణలకు ప్రధాన కారణమని నిపుణులు పేర్కొంటున్నారు.



**పెరిగిన పులులు.. తగ్గిన అటవీ స్థలం**

2022 జాతీయ గణనలో 785గా ఉన్న మధ్యప్రదేశ్ పులుల సంఖ్య ప్రస్తుతం దాదాపు 1,000కి చేరింది. ఒక మగ పులికి 50 నుంచి 100 చదరపు కిలోమీటర్ల భూభాగం అవసరం కాగా.. రాష్ట్రంలోని 9 టైగర్ రిజర్వ్‌ల విస్తీర్ణం 16,233 చదరపు కిలో మీటర్లకు పరిమితమైంది. దీంతో యువ పులులు కొత్త సరిహద్దుల కోసం బయటకు వచ్చి నివాస ప్రాంతాల వద్ద ఘర్షణలకు కారణం అవుతున్నాయి. ఏప్రిల్‌లో పెంచ్ టైగర్ రిజర్వ్ సమీపంలో దినేష్ సేవాత్కర్ అనే వ్యక్తిని పులి చంపడంతో ఆగ్రహించిన గ్రామస్థులు పార్క్ గేట్లను ధ్వంసం చేసి రవాణా వాహనాలకు, అడవికి నిప్పు పెట్టారు.

మరోవైపు 2026 మొదటి 8 నెలల్లోనే 45కి పైగా పులులు చనిపోవడం తీవ్ర చర్చనీయాంశమైంది. రహదారి, రైలు ప్రమాదాలు, విద్యుత్ షాక్‌లు, విషప్రయోగాలు, వేటగాళ్ల దాడుల వల్లే ఇవి చనిపోతున్నట్లు తెలుస్తోంది. గతంలో 2020-21 నాటి 88 పులుల అనుమానాస్పద మరణాల కేసులకు తుది ముగింపు ఇవ్వకుండానే సమాధి చేయడానికి నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ (ఎన్టీసీఏ) ప్రయత్నిస్తోందనే ఆరోపణలు ఉన్నాయి. బాంధవ్‌గఢ్, కాన్హా, పన్నా వంటి కీలక కేంద్రాల్లో మరణాల విచారణపై సరైన స్పష్టత లేకపోవడం అటవీ నిర్వహణ వైఫల్యాన్ని ఎత్తిచూపుతోంది.

# కాక్రోక్ కొత్త పోరు

(మొదటి పేజీ తరువాయి)

మహారాష్ట్రలోని హింగోలీ గ్రామం నుంచి ఈ కార్యక్రమానికి నాంది పలుకుతున్నట్లు వెల్లడించిన దిప్కే, దేశంలో అత్యంత నిర్లక్ష్యానికి గురైన రంగం ఏదైనా ఉందంటే అది పల్లెల్లోని ప్రభుత్వ బడులేనని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు, కూలీల పిల్లలకు నాణ్యమైన చదువు అందించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. నేటికీ విద్యార్థులు కిలోమీటర్ల కొద్దీ నడిచి బడికి వెళ్లాల్సి వస్తోందని, అక్కడికి వెళ్లాక కనీసం తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం కూడా ఉండకపోవడం దారుణమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించడమే ఈ ఉద్యమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

# ఆగస్టులో రైతుకు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

ఆశలు చిగురింపజేశాయి. కేంద్ర వ్యవసాయ శాఖ తాజా గణాంకాల ప్రకారం.. ఆగస్టు 7 నాటికి దేశంలో ఖరీఫ్ సాగు లోటు 17.96 లక్షల హెక్టార్లకు తగ్గింది. జూలై 24 నాటికి ఈ లోటు దాదాపు 38.82 లక్షల హెక్టార్లుగా ఉంది. కేవలం రెండు వారాల వ్యవధిలోనే ఈ వ్యత్యాసం గణనీయంగా తగ్గడం విశేషం. ముఖ్యంగా పప్పుధాన్యాల సాగు వేగంగా మెరుగుపడింది. అయితే వరి, నూనెగింజల సాగు మాత్రం గతేడాదితో పోలిస్తే ఇప్పటికీ తక్కువగానే ఉంది. దేశంలో వరి సాగు గతేడాదితో పోలిస్తే 15.90 లక్షల హెక్టార్లు, నూనెగింజల సాగు 5.19 లక్షల హెక్టార్ల మేర తక్కువగా నమోదైందని కేంద్ర గణాంకాలు చెప్తున్నాయి. దేశంలో ఒకవైపు భారీ వర్షాలు కురుస్తున్నా, వర్షపాత విస్తరణలో తీవ్ర అసమానతలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా తూర్పు, ఈశాన్య భారత దేశంలో వర్షపాత లోటు కొనసాగుతోంది. ఈ ప్రాంతాల్లో సాధారణం కంటే దాదాపు 25.5 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది.

# ప్లాస్టిక్ నోట్లకు కేంద్రం ఆమోదం..

(మొదటి పేజీ తరువాయి)




ప్రజల ఆదాయం పెరిగిన తీరుపై సమగ్ర వివరాలను సభకు సమర్పించారు.

సాధారణంగా చిన్న నోట్లు చేతులు మారి త్వరగా నలిగిపోవడం లేదా పాడైపోవడం జరుగుతుంటుంది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతిపాదన మేరకు 100 కోట్ల సంఖ్యలో రూ.10, రూ.20 పాలిమర్ నోట్లను ప్రయోగాత్మకంగా విడుదల చేసేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఇవి ప్రాథమిక సేకరణ దశలో ఉన్నాయని, త్వరలోనే మార్కెట్లో చలామణిలో ఉన్న పేపర్ నోట్లతో పాటు సమాంతరంగా ఇవి అందుబాటులోకి వస్తాయని కేంద్రం తెలిపింది. ఇవి నీటిలో తడిచినా, ఎంత వాడినా పాడవకపోవడం వీటి ప్రత్యేకత. కాగా ఈ నోట్లు 2027 ఏప్రిల్ నుంచి అందుబాటులోకి తీసుకురావడానికి ఆర్బీఐ రంగం సిద్ధం చేసింది

# మార్గం సుగమం..


(మొదటి పేజీ తరువాయి)

ప్లాజాల వద్ద వాహనం ప్రయాణించిన వాస్తవ దూరాన్ని లెక్కించి టోల్ వసూలు చేసే విధానాన్ని ప్రతిపాదించారు. హైవేపైకి వాహనం ప్రవేశించే ప్రదేశం, బయటకు వెళ్లే ప్రదేశంలో ఆటోమేటిక్ స్కానింగ్ వ్యవస్థలు ఏర్పాటు చేసి ప్రయాణించిన దూరాన్ని గుర్తిస్తాయి. అనంతరం సంబంధిత మొత్తాన్ని ఫాస్టాగ్ నుంచి ఆటోమేటిక్‌గా మినహాయించే విధానం అమల్లోకి తీసుకురానున్నారు. ప్రస్తుతం నేషనల్ హైవే-44పై గంటకు 80 కిలోమీటర్ల వేగ పరిమితి ఉండగా.. విస్తరణ అనంతరం రహదారి ప్రమాణాలు మెరుగుపడటంతో అనుమతించే వేగం 100 నుంచి 120 కిలోమీటర్ల వరకు పెరిగే అవకాశం ఉంది. దీంతో హైదరాబాద్--కర్నూలు ప్రయాణం వేగవంతం కావడంతోపాటు హైదరాబాద్-బెంగళూరు మధ్య రోడ్డు ప్రయాణ సమయం కూడా గణనీయంగా తగ్గే అవకాశం ఉంది.

# ప్రాణ నష్టం నివారిద్దాం...

(మొదటి పేజీ తరువాయి)

ఒక సమగ్రమైన జాతీయ విధానాన్ని తీసుకురావాలని కమిటీ స్పష్టం చేసింది. కిడ్నీ వ్యాధులు పూర్తిగా ముదిరే దాకా బయటపడవని.. ఈ ప్రమాదకరమైన పరిస్థితిని ప్రాథమిక దశలోనే అరికట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్యానెల్ తేల్చి చెప్పింది.



**సైలెంట్ కిల్లర్‌గా మారుతున్న 'క్రానిక్ కిడ్నీ డిసీజ్'**

ప్రస్తుతం భారతదేశంలో అత్యంత వేగంగా ప్రబలుతున్న దీర్ఘకాలిక వ్యాధుల్లో క్రానిక్ కిడ్నీ డిసీజ్ (సీకేడీ) మొదటి వరుసలో ఉందని పార్లమెంటరీ కమిటీ తన నివేదికలో పేర్కొంది. చాలా మందికి తమ కిడ్నీలు ఎంతమేర దెబ్బతిన్నాయనే కనీస అవగాహన ఉండటం లేదని.. వ్యాధి తీవ్రత పెరిగి చేజారిపోయిన తర్వాతే ఆస్పత్రులకు పరుగెడుతున్నారని విచారం వ్యక్తం చేసింది. ఈ పరిస్థితిని మార్చడానికి వ్యాధిని ముందస్తుగానే గుర్తించడం, మెరుగైన చికిత్స అందించడం, వ్యాధి మూలాలపై లోతైన పరిశోధనలు చేయడానికి ఒక నిర్దిష్టమైన ప్రణాళికను రూపొందించాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది.

**నిరుపేదలకు ఉచిత వైద్యం అందించాలి..!**

దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేద కుటుంబాలకు ఈ రోగనిర్ధారణ పరీక్షల భారం పడకుండా చర్యలు తీసుకోవాలని కూడా కమిటీ సూచించింది. 'నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ ఆఫ్ నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్' పథకం కింద అర్హులైన వారందరికీ ఈ కిడ్నీ పరీక్షలను పూర్తిగా ఉచితంగా నిర్వహించాలని ప్రభుత్వానికి తెలిపింది. ఇదిలా ఉండగా.. కిడ్నీ పనితీరును అంచనా వేయడానికి సాధారణంగా సీరం క్రియాటినిన్ పరీక్ష చేస్తారు. కానీ కిడ్నీలు 50 శాతం మేర దెబ్బతినే వరకు కూడా ఈ పరీక్షలో క్రియాటినిన్ స్థాయిలు సాధారణంగానే కనిపిస్తాయి. అందువల్ల కేవలం ఈ ఒక్క పరీక్షపైనే ఆధారపడకుండా విధిగా ఈజీఎఫ్ఆర్ (ఎస్టిమేటెడ్ గ్లోమెరులర్ ఫిల్టరేషన్ రేట్), యూరిన్ ఆల్బుమిన్, ప్రోటీన్ పరీక్షలను కూడా తప్పనిసరి చేయాలని కమిటీ తెలిపింది.

# చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉచిత యూనిఫాం పంపిణీ

**పీపుల్స్‌డైరీ-నడికూడ :** మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచిత యూనిఫాం పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కందికట్ల రమ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు ఉచిత యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ రమ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం అందిస్తున్న ఉచిత యూనిఫాం వంటి సంక్షేమ కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో, చక్కగా పాఠశాలకు హాజరై మంచి విద్యను అభ్యసించాలని ఆకాంక్షించారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ, విద్యార్థులలో సమానత్వ భావనను పెంపొందించడంతో పాటు, పాఠశాల పట్ల ఆసక్తి మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు ఉచిత యూనిఫాం పంపిణీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కందికట్ల రమ, పాఠశాల ఉపాధ్యాయులు కంచ రాజ్ కుమార్, పుల్లూరి రామకృష్ణ, ప్రీ ప్రైమరీ స్కూల్ టీచర్ బండి శ్వేత,అంగన్వాడీ టీచర్ భీముడి లక్ష్మి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎలుకల మందు తిని వృద్ధురాలు మృతి



**రేగొండ ఆగస్టు 11 పీపుల్స్ డైరీ..** మానసికంగా ఆరోగ్యం బాగోలేక ఎలుకల మందు తిని వృద్ధురాలు మృతి చెందిన సంఘటన రేగొండ మండలం రాయపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. రేగొండ ఎస్సై హేమలత తెలిపిన వివరాల ప్రకారం రేగొండ మండలం రాయపల్లి గ్రామానికి చెందిన జాలిగాపు రాజమ్మ అనే వృద్ధురాలు గత ఏడాది నుండి ఆరోగ్యం బాగోలేక బ్రెయిన్ లో ఇబ్బంది రాగా అప్పటి నుంచి మానసికంగా ఆరోగ్యంగా చాలా ఇబ్బంది పడుతూ తను ఏమి చేస్తుందో తెలియక ఈ నెల అరవ తేదీన మధ్యాహ్నం ఎలుకల మందు రాట్ జెల్ తినగా గమనించిన చుట్టుపక్కల ప్రజలు పరకాల ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా వృద్ధురాలు పరిస్తితి విషమించడంతో ఎంజిఎం తీసుకుపోయి అడ్మిట్ చేస్తున్నట్లు తెలిపారు .కాగా ఈనెల పదవ తేదీన చికిత్స పొందుతూ మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారని కాగా మృతురాలు కొడుకు జాలిగపు రవి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హేమలత తెలిపారు..

## కేజీబీవీలో హెచ్‌పీవీ టీకా పంపిణీ



**భీమదేవరపల్లి (పీపుల్స్ డైరీ) - ఆగస్టు 11:** భీమదేవరపల్లి మండల పరిధిలోని కేజీబీవీ పాఠశాలలో వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారుల ఆధ్వర్యంలో మంగళవారం హెచ్‌పీవీ టీకా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 14 నుండి 15 సంవత్సరాల వయస్సు గల 14 మంది బాలికలకు హెచ్‌పీవీ టీకాలను అందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ...గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో హెచ్‌పీవీ టీకా అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని స్పష్టం చేశారు. బాలికల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ప్రతీ ఒక్కరూ హెచ్‌పీవీ టీకాలపై అవగాహన పెంచుకోవాలని, అర్హులైన బాలికలందరికీ తప్పకుండా టీకా వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా. రుబీనా, డా. రెహమాన్, నర్సింగ్ అధికారులు కవిత, శౌర్య, సూపర్‌వైజర్ మోహన్, ఏఎన్ఎంలు లక్ష్మి, స్వరూప, పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, ఏఎన్ఎం కోమల, స్థానిక ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తుడుం దెబ్బ జిల్లాస్థాయి అత్యవసర సమావేశం



**ఏటూరు నాగారం ఆగస్టు 11 (పీపుల్స్ డైరీ) :** తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు నల్లబోయిన లక్ష్మణరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ గారు మాట్లాడుతూ ఏజెన్సీలోని చట్టాలు నిర్వీర్యం అవుతున్నందున ఉమ్మడి రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు రాస్తారోకోలు లలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా ముఖ్యంగా యువకులంతా ఆదివాసి నిరుద్యోగులు జీవో నెంబర్ 3 పైన 1/70చట్టం పేస చట్టాలు అమలు అయ్యేలా పోరాటాలు చెయ్యాలని యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ నెల 24 తారీకు రోజున ఎక్కల బ్రిడ్జి నుండి ఐటీడీఏ ఎటునాగారం వరకు శాంతియుత ర్యాలీ మరియు ముట్టడి లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు పోదాం బాబు,. ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి. ప్రధాన కార్యదర్శి కొరునిబెల్లి గణేష్. తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులుష బాలకృష్ణ ఆదివాసి సేన రాష్ట్ర నాయకులు మడి సాయిబాబా ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు దబ్బ గట్ల శ్రీకాంత్ సిద్ధబోయిన కార్తీక్ గుండ్ల పాపారావు కోరుమిల్లి అరవింద తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల ఉత్సవం

**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటిన విద్యార్థినుల సందడి**



**మేడ్చల్ ఆగస్టు 11(పీపుల్స్ డైరీ):-** మేడ్చల్ పట్టణంలోని గాయత్రి డిగ్రీ కళాశాలలో మంగళవారం బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను విద్యార్థినులు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు సంప్రదాయ వస్త్రధారణలో అందంగా అలంకరించిన బోనాలను తీసుకువచ్చారు. అనంతరం పట్టణంలోని ఏడు గుళ్ల దేవాలయంలో కొలువైన అమ్మవార్లకు బోనాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవార్ల ఆశీస్సులు అందరిపై ఉండాలని విద్యార్థినులు ప్రార్థించారు. విద్యార్థుల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించడంతో పాటు పండుగల విశిష్టతను తెలియజేసే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల నిర్వాహకులు తెలిపారు. కళాశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొనగా, విద్యార్థినుల సంప్రదాయ వస్త్రధారణ, రంగురంగుల బోనాల అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో కళాశాల యాజమాన్య సభ్యులు గణేష్, శివ, కమలాకర్ రెడ్డి, దేవరాజ్, సత్యనారాయణ, శ్రీనివాస్‌తో పాటు అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గట్లనర్సింగాపూర్ పల్లె ప్రకృతి వనంలో మొక్కలు నాటిన గ్రామ పాలకవర్గం



**భీమదేవరపల్లి ఆగస్టు 11 (పీపుల్స్ డైరీ ):** మన గ్రామపంచాయతి - మనతోనే గ్రామపంచాయతి' కార్యక్రమంలో భాగంగా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని చెరువు వద్ద గల పల్లె ప్రకృతి వనంలో శనివారం విస్తృతంగా పారిశుధ్య పనులు, మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ బొల్లంపల్లి అజయ్ కుమార్, ఉపసర్పంచ్ బొడిగె శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి గుడికందుల మధు నేతృత్వంలో పాలకవర్గ వార్డ్ సభ్యులు, పంచాయతీ సిబ్బందితో కలిసి వనంలోని పిచ్చి మొక్కలను తొలగించారు. అనంతరం అక్కడ చింత, వేప, కానుగ, సీతాఫలం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొల్లంపల్లి అజయ్ కుమార్ మాట్లాడుతూ... ప్రతీ ఒక్కరూ పచ్చదనంతో పాటు తమ ఇంటి చుట్టుపక్కల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. వర్షాకా లంలో సీజనల్ వ్యాధులు, జ్వరాలు వ్యాపించకుండా ముందస్తు జాగ్రత్తగా ఎవరి ఇంటి పరిసరాలను వారే విధిగా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామంలో పారిశుధ్య సమస్యలు ఉన్న చోట సిబ్బందితో కలిసి స్వయంగా వచ్చి పనులు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్, కార్యదర్శి, వార్డు సభ్యులు బొల్లంపల్లి షెడ్రెక్, చిలుక ప్రమోద్, కాసనగొట్టు సాయిరాం, మంద శ్రీధర్, అంగిడి చంద్రబాబు, పంజ శ్రీను, బొల్లంపల్లి సుశాంత్, అలాగే పంచాయతీ సిబ్బంది శ్రీను, తిరుపతి, చరణ్, సంతోష్, శ్రీనివాస్, బాబు, వెంకటయ్య, అయిలమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నీరందించడంలో నిర్లక్ష్యం వద్దు

**దేవాదుల నీటి నిర్వహణపై సమీక్షలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**హసన్ పర్తి, ఆగస్ట్ 11 (పీపుల్స్ డైరీ) :** దేవాదుల ప్రాజెక్టు నీటి నిర్వహణ, వినియోగంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు సూచించారు. మంగళవారం హనుమకొండ జిల్లా చింతగట్టులోని చీఫ్ ఇంజినీర్ కార్యాలయంలో దేవాదుల ప్రాజెక్టుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తాగునీటి ఎత్తిపోతలు, పంపుహౌస్‌ల పనితీరు, రిజర్వాయర్లలో నీటి నిల్వలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఆశించిన స్థాయిలో వర్షాలు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున కాలువల ద్వారా సాగునీటిని సక్రమంగా అందించాలని ఎమ్మెల్యే కోరారు. ముఖ్యంగా పర్వతగిరి రిజర్వాయర్‌లో నీటిని విడుదల చేయడం ద్వారా పెద్ద సంఖ్యలో రైతులకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. సౌత్, లెఫ్ట్ కెనాల్‌ల ద్వారా 15 రోజుల పాటు నిరంతరాయంగా నీటిని విడుదల చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఎమ్మెల్యేలు శ్రీహరి, యశస్వి నిరెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో విద్యార్థుల పాత్రపై వ్యాసరచన పోటీలు

- **స్వచ్ఛమైన భారత్-- ఆరోగ్యకరమైన భారత్ కోసం విద్యార్థులకు పిలిపించిన వలస సుభాష్ వ్యవస్థాపక అధ్యక్షులు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ**



**సైదాపూర్ ఆగస్టు 11 ( పీపుల్స్ డైరీ ) :** సైదాపూర్ మండలం వెన్నంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మేరా యువభారత్ (మైభారత్ ) మరియు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛత పక్షవాడ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు ఒకటో తారీకు నుండి 15 వరకు కరీంనగర్ జిల్లా స్థాయి స్వచ్ఛత పక్షవాడ కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులకు స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది తదనంతరం పరిసరాల పరిశుభ్రతతో విద్యార్థుల పాత్రను అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సంకల్ప స్వచ్ఛందంగా సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వలస సుభాష్ విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ మహాత్మా గాంధీ జి స్వచ్ఛ తో పాటు పరిశుభ్రమైన అభివృద్ధి చెందిన భారతదేశాన్ని కలగన్నారు భరతమా తను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా దేశానికి సేవ చేయడం మనందరి బాధ్యత అని విద్యార్థులతో అన్నారు నేను పరిశుభ్రత పట్ల ఎల్లప్పుడు నిబద్ధతతో ఉంటాన నేను పరిశుభ్రతతో కోసం నా సమయాన్ని కేటాయిస్తానని ప్రతిజ్ఞ చేసినట్టు ఆయన విద్యార్థులతో తెలిపారు స్వచ్ఛమైన పరిసరాలు ఆరోగ్యానికి మన సమాజానికి మన దేశ అభివృద్ధికి ఎంతో ముఖ్యమని విద్యార్థులతో అన్నారు గ్రామాలు పట్టణాలు మరియు నగరాలు స్వచ్ఛ భారత్ మిషన్ సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన విద్యార్థితో అన్నారు ప్రతి విద్యార్థి పరిశుభ్రత కోసం నేను సైతం అంటూ ముంద డుగు వేస్తూ భారతదేశాన్ని మరింత పరిశుభ్రమైన దేశంలో మార్చేందుకు విద్యార్థులు కృషి చేయాలని వారితో అన్నారు స్వచ్ఛత కార్యక్రమములో యువజన సంఘాలు మహిళా సంఘాలు యువత విద్యార్థులు స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ శాఖలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని పరిశుభ్రమైన ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తమ వంతు సహకారం అందించాలని ఆయన వేడుకు న్నారు వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థుల కు బహుమతి ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు రాయిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జయగోపాల్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు

## మోడీ పాలన తీరుపై ప్రజా యుద్ధం చేద్దాం

**జాగీర్ సత్యనారాయణ సిపిఐ నియోజకవర్గ కన్వీనర్**

- **సెప్టెంబర్ 1న చలో ఢిల్లీ జయ ప్రదం చేయండి.**
- **హాజరు కానున్న సిపిఐ నేత చాడ వెంకటరెడ్డి.**
- **హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) ఆగస్టు 11 ఆగస్టు13న హుస్నాబాద్ లో సిపిఐ ముగింపు బహిరంగ సభకు తరలిరండి.**
- **సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్ పిలుపు.**



బిజెపి ప్రభుత్వం ఆదికారంలోకి వచ్చిన నాటి నుండి డిజిల్ పెట్రోల్, వంట గ్యాస్ సిలిండర్ల ధరలు నిత్యావసర వస్తువుల ధరలు అధికంగా పెంచి దేశ ప్రజలపై పెనుభారం మోపుతుందని నరేంద్ర మోడీ ప్రభుత్వం పెంచిన అధిక ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ జాగీర్ సత్యనారాయణ అన్నారు. మంగళవారం నాడు మండలంలోని మహ్మదపుర్, నాగారం, జిల్లెల్లగడ్డ, మీర్జాపుర్, హుస్నాబాద్ పట్టణం, పందిల్ల, కుచనపల్లి, పోట్లపల్లి, దేవేంద్ర నగర్ గ్రామాల్లో సిపిఐ జాత కార్యక్రమంలో పాల్గొని ఆయన ప్రసంగించారు. సెప్టెంబర్ 1న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మోడి నియంతృత్వ పోకడలపై ప్రజా యుద్దానికి సిద్దం కావాలని జాగీర్ సత్యనారాయణ అన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్ మాట్లాడుతూ ఆగస్టు 6 నుండి జరుగుతున్న సిపిఐ ప్రజా చైతన్య యాత్ర ముగింపు బహిరంగ ఆగస్టు 13న హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్, తెలంగాణ ప్రజా నాట్య మండలి కళాకారులు హజరౌతున్నారని సిపిఐ బహిరంగ సభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జనగాం రాజ్ కుమార్, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి పిట్టల మెగిలయ్య, నాగారం కార్యదర్శి ఇజ్జగిరి కిష్టయ్య, మిర్జాపుర్ కార్యదర్శి గుడిపెల్లి రమేష్, పందిల్ల కార్యదర్శి పుదరి రఘుపతి, పోట్లపల్లి కార్యదర్శి మౌటం బాలయ్య, దేవేంద్ర నగర్ కార్యదర్శి నీలం పాపిరెడ్డి, కుచనపల్లి కార్యదర్శి చెప్యాల సమ్మయ్య, సిపిఐ మండల నాయకులు మాజీ ఎంపిటిసి సభ్యులు పిట్టల సుధాకర్, దుద్దేడ రాజయ్య, పిట్టల బాలయ్య, పిట్టల స్వామి, మహిళా సమాఖ్య నాయకురాల్లు పెద్ది నిర్మల, దొంతరవేని రాజవ్వ, రాయిల్ల శోభ, ప్రజా కళాకారులు బొనగిరి శ్రీకాంత్, గొల్లపల్లి వినోద్, పొన్నాల అశోక్ పాడిన ప్రజా చైతన్య గీతాలు జనాన్ని ఎంతగానో అకర్షించాయి.

## దుబ్బ మల్లన్న ఆలయాన్ని సందర్శించిన దేవాదాయ శాఖ అధికారులు


- **ఆలయ అభివృద్ధిపై పరిశీలన.. అధికారులకు ఘన సన్మానం**

**జమ్మికుంట, ఆగస్టు 11పీపుల్స్ డైరీ :** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని ప్రసిద్ధ దుబ్బ మల్లన్న దేవస్థానాన్ని కరీంనగర్ దేవాదాయ శాఖ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించి, దేవస్థానానికి సంబంధించిన పలు అంశాలను పరిశీలించినట్లు తెలిపారు. దేవాదాయ శాఖ అధికారులు దుబ్బ మల్లన్న ఆలయాన్ని సందర్శించిన సందర్భంగా దేవస్థానం చైర్మన్ ముద్దమల్ల రవి ఆధ్వర్యంలో వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆలయానికి వచ్చే భక్తులకు అవసరమైన సౌకర్యాలు, దేవస్థాన అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై ఈ సందర్భంగా చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మారం ఫస్ట్ వార్డు కౌన్సిలర్ దివ్య బిక్షపతి, రెండో వార్డు కౌన్సిలర్ పోలేని శిల్ప వేణు, ఆలయ ఈఓ సుభద్ర, దేవస్థాన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. దుబ్బ మల్లన్న దేవస్థానం అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాలని స్థానికులు కోరారు.



# ప్రాజెక్ట్ నిండా నీళ్ళున్న.. పడావుగా పొలాలు!

- చలివాగు ప్రాజెక్టు నిండా గోదావరి నీళ్లు
- నీళ్ళున్న పడావుగా వేల ఎకరాల భూములు..
- ప్రధాన కాల్వ వెంట నార్లు పోసుకున్న రైతులు..
- అయోమయంలో అన్నదాతలు..
- నీటికోసం రోడ్డెక్కుతున్న రైతన్న..
- పట్టించుకోని ఎమ్మెల్యే..




**రేగొండ ఆగస్టు 11 పీపుల్స్ డైరీ:** దేవాదుల ఎత్తిపోతల పథకం పరిధిలోని చలివాగు ప్రాజెక్టు నిండా నీళ్లున్నా ఆయకట్టు పొలాలు మాత్రం బీళ్లుగా దర్శనమిస్తున్నాయి. వానకాలం మొదలై రెండు నెలలు గడుస్తున్న వేల ఎకరాల్లో ఇంకా సాగు మొదలు కాలేదు. ఓ వైపు దేవాదుల నుంచి భీంఘన్‌పూర్ ద్వారా చలివాగును గోదావరి జలాలతో నింపుతున్న అధికారులు అక్కడి నుంచి నిరంతరం ధర్మసాగర్ రిజర్వాయర్‌కు ఎత్తిపోస్తున్నారు. ఎల్ నినో కారణంగా నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో చలివాగు ఆ యకట్టుకు నీళ్లు విడుదల కాక భూములు పడావుగా మారుతున్నాయి. బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా ఉన్న చలివాగు నుంచి ధర్మసాగర్‌కు గోదావరి జలాలు పంపింగ్ చేయడమే కాకుండా పరకాల నియోజకవర్గంతో పాటు శాయంపేట మండలంలోని సుమారు 120 గ్రామాలకు తాగు, వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్కు కు నీటిని అందిస్తున్నారు. అలాగే అధికారికంగా 3,500, అనధికారికంగా 5వేల ఎకరాల్లో వరి సాగుకు నీరందిస్తున్నారు. గత మే, జూన్ నెలల్లో ప్రాజెక్టులో గోదావరి జలాలు నింపలేదు. దీంతో కొద్ది రోజుల క్రితం చలివాగు ఆయకట్టు రైతులతో ఇరిగేషన్ డీఈ గిరిధర్, ఏఈ అమృత్ సమావేశం నిర్వహించి వరి సాగుచేయొద్దని, నీళ్లు ఇవ్వలేమని స్పష్టం చేశారు. దీనిపై రైతుల్లో తీవ్ర అభ్యంతరం వ్యక్తమైనప్పటికీ చలివాగు ప్రధాన కాల్వ పరిధిలో వరి సాగుకు శ్రీకారం చుట్టారు. నార్లు పోసుకొని నాటు వేసేందుకు సిద్ధమవుతున్నారు. చలివాగులో 14 క్యూమిక్‌ల గోదావరి జలాలను భీంఘన్‌పూర్ నుంచి నింపుతూ ధర్మసాగర్‌కు 7 క్యూమిక్‌లు పంపింగ్ చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. అయితే టీకేజీలతో భీంఘన్‌పూర్ నుంచి కేవలం 7 క్యూమిక్‌ల నీళ్లు కూడా రావడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 26 అడుగులు కాగా, ప్రస్తుతం 11 ఫీట్లకు నీరు చేరినట్లు ఏఈ వెల్లడించారు. ప్రాజెక్టు పరిధిలోని దామరంచపల్లి, రూపురెడ్డిపల్లి, చెన్నాపూర్, పరకాల, దమ్మన్న పేట, ప్రధాన కాల్వ కింద తొమ్మిది కిలోమీటర్ల మేరకు భూములన్నీ పడావుపడ్డాయి. కొద్ది రోజులుగా కాల్వల్లో తక్కువ పరిమాణం లో వదిలిన నీళ్లను కూడా బంద్ చేసినట్లు ఏఈ తెలిపారు. దీంతో కాల్వల కింద పోసుకున్న నారు మడులు ఎండిపోయే పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు. ఎడమ కెనాల్ కింద జోగంపల్లి, పెద్దకోడెపాక, కుడి కెనాల్ కింద కొప్పుల, దామరంచపల్లి, చెన్నాపూర్, పరకాల ఆయకట్టులో 2,200 ఎకరాల్లో వరి సాగుకు అవకాశం ఉన్నప్పటికీ ప్రధాన కాల్వ చుట్టుపక్కల మాత్రమే వరి సాగుకు రైతులు శ్రీకారం చుట్టారు. వర్షాభావ పరిస్థితుల్లో నాలుగు నెలల పాటు ప్రాజెక్టు నుంచి నీళ్లు అందుతాయా? లేదా? అనే అయోమయంలో రైతులు న్నారు. ఇప్పటికే కొంత మంది రైతులు కాఫ్ హాలిడే ప్రకటించినట్టు ప్రచారం జారుగుతోంది. వరి పంట సాగు చేయవద్దు అని ప్రభుత్వం చెపుతున్న అంతరా పంటలకు నీరు ఎక్కడినుండి అందుతుందని రైతులు ఆలోచనలో పడ్డారు..

# గొర్రెల కాపరుల హక్కుల సాధనకు మహాసభలు వేదిక



- ఈనెల 22, 23, 24 తేదీల్లో గొర్రెల కాపరల 4వ రాష్ట్ర మహాసభలు
- విజయవంతం చేయాలని పిలుపు

**మేడ్చల్ (పీపుల్స్ డైరీ):-** గొర్రెలు, మేకల పెంపకందారుల హక్కుల సాధనకు భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు ఈనెల 22, 23, 24 తేదీల్లో నిర్వహించనున్న గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం 4వ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి ఎక్కలదేవి కొమురయ్య పిలుపునిచ్చారు. మేడ్చల్ మండల కేంద్రంలో నిర్వహించిన గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కొమురయ్య మాట్లాడుతూ.. గొర్రెల కాపరల 30వ వార్షికోత్సవంతో పాటు 4వ రాష్ట్ర మహాసభలు జరగనున్నాయని తెలిపారు. సంఘం మూడు దశాబ్దాలుగా గొర్రెలు, మేకల పెంపకందారుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ పలు హక్కులు, సంక్షేమ పథకాలు సాధించిందన్నారు. సంఘం పోరాటాల ఫలితంగా 559, 1016 జీవోలతో పాటు ప్రమాదవశాత్తు గొర్రెల కాపరులు మృతి చెందిన సందర్భాల్లో కుటుంబాలకు అండగా నిలిచే 64 జీవో, గొర్రెల పంపిణీ వంటి పలు అంశాల్లో ప్రభుత్వం నుంచి ప్రయోజనాలు సాధించామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గొల్ల, కురుమలను చైతన్య పరచడంలోనూ సంఘం కీలక పాత్ర పోషించిందన్నారు. ప్రస్తుతం గొల్ల, కురుమలను మరింత ఐక్యం చేసి, వారి హక్కుల సాధన కోసం పోరాటాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే మూడు సంవత్సరాల్లో గొర్రెల కాపరుల హక్కుల సాధన కోసం చేపట్టాల్సిన ఉద్యమాలు, కా ర్యాచరణపై రాష్ట్ర మహాసభల్లో సమగ్రంగా చర్చించి భవిష్యత్ ప్రణాళిక రూపొందించనున్నట్లు తెలిపారు. మహాసభలను గొర్రెలు, మేకల పెంపకందారులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సానం మల్లేష్, సహాయ కార్యదర్శి భావన వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యుడు బిర్కూరి జాంగిర్, మేడ్చల్ మండల నాయకులు పెంజర్ల కనకరాజు, శ్రీశైలం, ఎర్ర బీరప్ప, శంకర్, మైళ్ల జీతయ, గోపాల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భావితరాల విజ్ఞానం కోసం పుస్తకాన్ని మించిన సాధనం లేదు

## జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి



**మహబూబాబాద్,ఆగస్టు11(పీపుల్స్ డైరీ):** మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయానికి, జిల్లా గ్రంథాలయ పాఠకులు పోటీ పరీక్షల సంబంధించిన పుస్తకాలు పాఠకుల సౌకర్యార్థం కోసం ప్రతి చదువరికి పుస్తకం ఉండాలని తలంపుతో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి తన సొంత ఖర్చులతో 30 వేల రూపాయల కాంపిటీటివ్ ఎగ్జామ్స్ సంబంధించిన గ్రూప్ వన్, గ్రూప్ టు ,ఎస్సై , కానిస్టేబుల్స్ ,బ్యాంకు, జూనియర్ లైన్ మెన్, అట్లాస్ ఇండియన్ పాలిటి, తెలంగాణ చరిత్ర ,భారత చరిత్ర , ఇంకా అనేక పుస్తకాలు, జిల్లా కేంద్ర గ్రంథాలయానికి వితరణ చేశారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మనకు తెలియని ప్రపంచాన్ని మనకు చూపించి మన నడవడిక ఆలోచనలు సక్రమార్గంలో పయనించడానికి భావితరల విజ్ఞానం కోసం పుస్తకానికి మించిన సాధనం ఏది లేదని , కాబట్టి ప్రతి పాఠకుడు ఈ కాంపిటీటివ్ పుస్తకాలను వినియోగించుకొని పోటీ పరీక్షల్లో విజేతలై తల్లిదండ్రుల ఆశయాలు నెరవేరుస్తూ, సమాజాభివృద్ధికి దోహదపడాలని కోరారు. అనంతరం గ్రంథాలయ పాఠకులు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఔదార్యానికి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు ,జి విజేందర్ ,రుద్రారపు వీరేందర్, మరియు నరసింగం శ్రీనివాస్, మందుల రఘు,భూలక్ష్మి యాదమ్మ గ్రంథాలయ పాఠకులు గోపాల్ ,నవీన్,సురేష్ ప్రవల్లిక ,జ్యోతి , శారద తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న సీఎంఆర్ ను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలి

- మిల్లింగ్, రవాణా, గిడ్డంగులలో ఉన్న సమస్యలను తొలగించాలి
- కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోడిపల్లి గోపాల్ రెడ్డి



**జగిత్యాల టౌన్ :** జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న సీఎంఆర్ ను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలని, మిల్లింగ్, రవాణా, గిడ్డంగులలో ఉన్న సమస్యలను తొలగించాలని కోరుతూ కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోడిపల్లి గోపాల్ రెడ్డి బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు తిరుపతిరెడ్డి లా ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత కు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోడిపల్లి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు వరి పంట ఎక్కువ పండించారు. దానిని పెద్ద మొత్తంలో ప్రభుత్వం కొనుగోలు చేసింది. అయితే కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసి (సి ఎం ఆర్) భారత ఆహార సంస్థ నిర్దిష్టమైన గడువు లోపల పంపించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉంది. అయితే గత మూడు సంవత్సరాల కాలంలో భారత ఆహార సంస్థకు సరఫరా చేయాల్సిన సిఎంఆర్ లక్ష్యం పూర్తిగా చేరలేదు. కావున ఇప్పటివరకు సరఫరా చేసిన ధాన్యం ఎంత..? ఇంకా రాష్ట్ర ప్రభుత్వ గిడ్డంగులలో పెండింగ్లో ఉన్న ధాన్యం నిల్వలు ఎన్ని..? పెండింగ్లో ఉన్న సీఎంఆర్ ను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయడానికి తగిన ఏర్పాట్లు చేయాలి..మిల్లింగ్, రవాణా, గిడ్డంగులలో ఉన్న సమస్యలను తొలగించాలి. కస్టర్డ్ మిల్లింగ్ రైస్ కేంద్ర ప్రభుత్వానికి చేరవేయడంలో జరుగుతున్న జాప్యం వలన రాష్ట్ర ప్రభుత్వంపై అదనకు ఆర్థిక భారం పడుతున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన శ్వేతా పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 58 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని గత మూడు సంవత్సరాల నుండి ఎఫ్ సి ఐ కి బకాయిగా ఉన్నారని మిల్లర్ల నుండి వెంటనే బియ్యాన్ని సేకరించి ఎఫ్ సి ఐ కి ఇవ్వాలని తాలూ తప్ప పేరుతో రైతుల పొట్ట కొడుతున్నారని వీటన్నిటిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని చెప్పారుఈ కార్యక్రమంలో బిజెపి జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, కోరుట్ల రూరల్ అధ్యక్షులు పంచరీ విజయ్, బిజెపి ప్రధాన కార్యదర్శి ఆముద రాజు, విట్టల్, రాజేందర్ రెడ్డి, కోరుట్ల మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు రాజు పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షులు మామిడి మల్లేశం మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

# రోడ్డు కిరివైపులా గడ్డి తొలగింపు



**కోహెడ ఆగస్టు 11 (పీపుల్స్ డైరీ) :** కోహెడ మండలం గుండారెడ్డిపల్లి గ్రామంలో సర్పంచ్ పిల్లి బాబు, పాలకవర్గం, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపులఇబ్బందికరంగా ఉన్నగడ్డిని తొలగించడానికి గ్రామ సిబ్బంది చేత ఛార్జింగ్ పంపులతో గడ్డి మందు స్ప్రే చేయడం జరిగింది.

# ఆత్మీయ సన్మాన మండల కార్యవర్గ సమావేశం



**కోహెడ ఆగస్టు 11 (పీపుల్స్ డైరీ) :** కోహెడ మండలం తంగళ్లపల్లి కిష్టాస్వామి గుట్టపై బిజెపి జిల్లా మండల పదాదికారుల ఆత్మీయ సన్మానం మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సిద్దిపేట బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ హాజరయ్యారు. విశిష్ట ఆతిధులుగా కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, తడిసిన రాజశేఖర్ రెడ్డి, గుర్రాల లక్ష్మారెడ్డి హాజరయ్యారు. సిద్దిపేట బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఖమ్మం వేంకటేశం నియామకం సందర్భంగా మండల కమిటీ ఆత్మీయ సన్మాన వేడుక జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ తో కలిసి. సన్మానించారు

# వరుణ్ మోటార్స్ లో కొత్త కారు ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



**జమ్మికుంట అగస్ట్ 11పీపుల్స్ డైరీ :** మన జమ్మికుంట పట్టణ పరిధిలోని వరుణ్ మోటార్స్ ప్రై. లిమిటెడ్(మారుతి సుజుకి షోరూం ) లో కొత్త బ్రీజ్జా కారు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణనికి చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు అనునిత్యం ఏ చిన్న పనికైనా వస్తూ వెళ్తుంటారు అలాంటి జమ్మికుంటలో జిల్లా స్థాయి పట్టణాలకు దీటుగా ఇలాంటి షోరూమ్స్ మన జమ్మికుంట పట్టణంలో పడడం వల్ల కొందరికి ఈ షోరూం ఉపాధి కల్పిస్తూ మన పట్టణం అభివృద్ధి పథంలో ఉన్నట్టు ఇలాంటి షోరూమ్స్ వల్ల చుట్టుపక్కల గ్రామాల వారికి మరియు పట్టణవాసులకు జిల్లా స్థాయి పట్టణాలకు వెళ్లకుండా మన జమ్మికుంటలోనే అన్ని సదుపాయాలు ఉన్నట్టుగా దూర ప్రాంతాలకు వెళ్లకుండా మనకు అన్నీ ఇక్కడే లభిస్తున్నాయి కాబట్టి అవసరం ఉన్నవారు మన జమ్మికుంట లోని వరుణ్ మోటార్స్ యందు ఈరోజు కొత్తగా ప్రారంభించిన అన్ని సదుపాయాలతో కూడిన బ్రీజా కారును కొనుగోలు చేసుకోగలరని తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ఫిరోజ్,కొలుగురి సురేష్ ,మాచర్ల రాజు యాట్ల అశోక్, ఎగిత అశోక్ షోరూమ్ మేనేజర్ అశోక్ ఇతర స్టాప్ పాల్గొనడం జరిగింది..

# అంబేద్కర్ సంఘం నూతన అధ్యక్షుని ఎన్నిక



**కమలాపూర్ ఆగస్టు 11 పీపుల్స్ డైరీ ) :** కమలాపూర్ మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులుగా గాజుల అవినాష్, ప్రధాన కార్యదర్శిగా నద్దునూరి పవన్ కుమార్, ఉపాధ్యక్షుడిగా కుమ్మరి రాజేందర్, చిలుముల వంశీ, కోశాధికారి కుమ్మరి ప్రవీణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు నద్దునూరి శివకుమార్, కుమ్మరి మధు, నద్దునూరి శ్రీనివాస్, కుమ్మరి శ్రీకాంత్, కుమ్మరి రవి, కుమ్మరి అర్జున్,కుమ్మరి భాను ప్రసాద్, గాజుల మొగిలి, కుమ్మరి సాంబయ్య లను నూతన కమిటీగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గాజుల అవినాష్ మాట్లాడుతూ అంబేద్కర్ యువజన సంఘం పట్ల వినయ విధేయతతో అంబేద్కర్ భావజాలంతో పనిచేస్తానని తనను ఎన్నుకున్నందుకు యువజన సంఘ పెద్దలకు కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.




## పెళ్లికి ముందు కాబోయే వాడి స్వరూపం తెలిసిపోతే వదిలేయడమే మేలు!- సారా టెండూల్కర్

క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్ తన వివాహం, ప్రేమ, కాబోయే భాగస్వామికి ఉండాల్సిన లక్షణాల గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను కోరుకున్న పర్ఫెక్ట్ లక్షణాలు ఉన్న వ్యక్తి లభించినప్పుడే వివాహం చేసుకుంటానని స్పష్టం చేశారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన సారా తన తల్లిదండ్రుల వైవాహిక బంధం తనకు ఎంతగానో ప్రేరణనిస్తుందని తెలిపారు. సారా తన తల్లిదండ్రుల (సచిన్-అంజలి) మధ్య ప్రేమానుబంధం గురించి వెల్లడించారు. మొదట ఆ ఇద్దరూ మంచి స్నేహితులు.. వరి మధ్య కలహాలు సరదా సరదాగా సాగుతాయని అన్నారు. వారిద్దరి మధ్య ఎలాంటి ఆధిపత్య పోరు ఉండదు.. అది నిజంగా అద్భుతం. ఇంట్లో వారిద్దరూ ఎంతో సరదాగా గొడవపడుతుంటారు.. నా కాబోయే భాగస్వామిలో కూడా నేను అలాంటి సరదా వాతావరణాన్నే కోరుకుంటున్నాను! అని వెల్లడించారు. సాంకేతికత లేని రోజుల్లో కూడా వారు లాంగ్ డిస్టెన్స్ బంధాన్ని ఎంతో ప్రేమగా నిలబెట్టుకున్నారని కొనియాడారు. ప్రేమ -సోల్‌మేట్స్ (ఆత్మబంధువులు) అనే భావనపై మాట్లాడిన సారా "నా దృష్టిలో ప్రేమ అంటే స్నేహమే" అని స్పష్టం చేశారు. తన ప్రాణస్నేహితులంతా వంద శాతం తనకు సోల్‌మేట్స్‌తో సమానమని... అయితే తన జీవిత భాగస్వామిని మాత్రం ఒక రొమాంటిక్ సోల్‌మేట్‌గా చూడాలనుకుంటున్నానని నవ్వుతూ చెప్పారు. స్నేహంతో కూడిన ప్రేమే జీవితాంతం నిలిచివుంటుందని బలంగా నమ్ముతున్నట్లు తెలిపారు. అలాగే ప్రస్తుత జనరేషన్ వైవాహిక సంబంధాల గురించి సారా తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఈ తరం బంధాలకు విలువ ఇవ్వలేదని భావించడం పొరపాటని...బంధం సరిగ్గా సాగనప్పుడు దాని నుంచి బయటకు వచ్చే ధైర్యం ఈ తరానికి ఉందన్నారు. పెళ్లికి ముందు లేదా నిశ్చితార్థం సమయంలో భాగస్వామి లేదా వారి కుటుంబ నిజరూపం తెలిసినప్పుడు ఇష్టం లేని పెళ్లిని ఆపేసి వెనక్కి తగ్గడం గొప్ప నిర్ణయమని పేర్కొన్నారు.

## శబరిమలకు సంబంధం లేని ఇరుముడి

### దర్శకుడు శివ నిర్వాణ స్పష్టీకరణ




రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న లేటెస్ట్ ఫ్యామిలీ అండ్ డివోషనల్ ఎంటర్‌టైనర్ 'ఇరుముడి'. శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా పాటల్లో, టీజర్‌లో రవితేజ అయ్యప్ప మాలలో కనిపించారు. దీంతో ఈ చిత్ర కథపై సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వస్తున్నాయి. శబరిమల బ్యాక్‌డ్రాప్‌లో ఇది రానుందని ప్రచారం మొదలైంది. తాజాగా దీనిపై దర్శకుడు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. శబరిమల దేవాలయానికి ఈ సినిమాకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ కథకు శబరిమలతో ఎలాంటి సంబంధం లేదు. సినిమాలో కథానాయకుడి జీవితంలో 41 రోజుల అయ్యప్ప దీక్ష ఒక భాగం మాత్రమే. దీక్షా కాలంలో అయ్యప్ప భక్తులు తమ నియమావళి, అలవాట్ల విషయంలో చాలా నిష్టగా ఉంటారు. వ్యసనాలు ఉన్న ఒక వ్యక్తి ఈ దీక్ష తీసుకోవాల్సి వస్తే.. అతడు మద్యానికి దూరంగా ఉండాల్సి వస్తుంది. అక్కడే కథలో అసలైన సంఘర్షణ మొదలవుతుంది. కఠినమైన నియమాలు ఉండాలి కాబట్టే నేను అయ్యప్ప స్వామి దీక్ష నేపథ్యాన్ని ఎంచుకున్నాను. అంతే తప్ప ఇది శబరిమలకు సంబంధించిన కథ కాదని ఆయన పేర్కొన్నారు ఈ 41 రోజుల కథే స్క్రీన్‌ప్లేకి ప్రధాన బలంగా నిలుస్తుంది. అది సినిమాను మరింత ఆసక్తికరంగా మారుస్తుంది. ఆ దీక్షకు ముందు ఏం జరిగింది.. దీక్షలో ఉన్న సమయంలో ఏం జరిగిందనే విషయాలు ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేస్తాయని శివ నిర్వాణ తెలిపారు. రవితేజకు జోడీగా ప్రియా భవానీ శంకర్ నటిస్తున్న ఈ సినిమా ఆగస్టు 21న ప్రేక్షకుల ముందుకు రానుంది.



## టాక్సిక్ రన్‌టైమ్ పై ఆసక్తికర ప్రచారం




ప్రస్తుతం సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'టాక్సిక్ ఒకటి. యశ్ ప్రధానపాత్రలో గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఆగస్టు 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికర వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. 'టాక్సిక్' రన్‌టైమ్ 3 గంటల 11 నిమిషాలంటూ ప్రచారం జరుగుతోంది. సినిమాలో అధికంగా రక్తపాతం, యాక్షన్ సన్నివేశాలు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి. గీతూమోహన్ దాస్ తన కథపై నమ్మకంతోనే ఈ నిడివితో సెన్సార్‌కు పంపారని సమాచారం. ఈ సినిమాను ప్రైమ్ బిగ్ స్క్రీన్ ఫార్మాట్ అయిన ఐమాక్స్‌లో కూడా విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. కన్నడ ఇండస్ట్రీ నుంచి ఐమాక్స్ ఫార్మాట్‌లో విడుదలవుతోన్న రెండో సినిమా ఇది కాగా.. రెండు ఐమాక్స్ చిత్రాలను (కేజీఎఫ్ 2, టాక్సిక్) తన ఖాతాలో వేసుకున్న ఏకైక కన్నడ స్టార్‌గా యశ్ రికార్డు సృష్టించారు. త్వరలోనే దేశవ్యాప్తంగా ఐమాక్స్ బుకింగ్స్ కూడా ప్రారంభం కానున్నాయి. కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై భారీ స్థాయిలో విడుదల కానున్న ఈ సినిమాలో యశ్‌కు జోడీగా నయనతార, కియారా అద్వాణీ, రుక్మిణి వసంత్, హ్యూమా ఖురేషి, తారా సుతారియా నటించారు.

## రుక్మిణీ వసంత్ మలయాళ ఎంట్రీ.. షూటింగ్ స్టార్ట్!

ఒక్క సినిమాతో మంచి సక్సెస్ అందుకున్నారు అంటే అది హీరోకైనా, హీరోయిన్‌కైనా వరుసగా అవకాశాలు వచ్చి పడతాయి. అందులో భాగంగానే మరీ ముఖ్యంగా ఈ మధ్యకాలంలో యంగ్ హీరోయిన్స్ తమ అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంటూ ప్రేక్షకులను మెప్పిస్తున్నారు. అలాంటి వారిలో రుక్మిణి వసంత్ కూడా ఒకరు. సప్త సాగరాలు దాచేయెల్లో అనే సినిమాతో వెండితెరకు పరిచయమైన రుక్మిణీ వసంత్.. తెలుగులో తొలిసారి నిఖిల్ సిద్ధార్థ్ హీరోగా నటించిన అప్పుడో ఇప్పుడో ఎప్పుడో అనే చిత్రంతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. అయితే ఈ సినిమా పెద్దగా విజయాన్ని అందుకోలేదు. ఆ తర్వాత తమిళ్ లో శివ కార్తికేయన్ సరసన మదరాసి అనే సినిమా చేసింది. కానీ ఈ సినిమా సక్సెస్ కాలేదు. అయితే ఈ సినిమా ప్రమోషన్స్ సమయంలో డైరెక్టర్ ఈమెకు ఇచ్చిన ఎలివేషన్ కారణంగా ఒక్కసారిగా లైమ్ లైట్ లోకి వచ్చింది రుక్మిణి వసంత్. సరైన క్యారెక్టర్ పడితే తనను తాను నిరూపించుకోవడానికి ఎప్పుడూ సిద్ధమే అని కాంతారా చాప్టర్ వన్ చిత్రంతో నిరూపించింది. ఇందులో కీలకపాత్ర పోషించిన రుక్మిణి వసంత్.. సినిమా మొత్తం సాఫ్ట్ క్యారెక్టర్ తో ఆకట్టుకొని.. క్లైమాక్స్ ఒక్కసారిగా విలనిజం కనబరిచి అందరినీ ఆశ్చర్యపరిచింది. పైగా కొన్ని కొన్ని సన్నివేశాలలో హీరో రిషబ్ శెట్టి నే డామినేట్ చేసింది అంటే.. తన నటనతో ఏ విధంగా మెప్పించిందో అర్థం చేసుకోవచ్చు. అలాంటి ఈమె ప్రస్తుతం ప్రముఖ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న డ్రాగన్ సినిమాలో హీరోయిన్ గా నటిస్తోంది. ఇదిలా ఉండగా ఇప్పుడు మరో క్రేజీ ఆఫర్ లభించింది .ఈ విషయాన్ని తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా అభిమానులతో పంచుకుంది. నివిన్ పౌలీ సరసన హీరోయిన్ గా ఛాన్స్ కొట్టేసి.. మాలీవుడ్ ఎంట్రీకి సిద్ధమయ్యింది. అందులో భాగంగానే ఈమె ఆన్ సెట్ కి వెళ్లిన సందర్భంగా క్లాప్ బోర్డు పట్టుకొని ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. మొత్తానికి అయితే రుక్మిణి వసంత్ మాలీవుడ్ లోకి అడుగుపెట్టడంతో అభిమానులు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించాలి!

**ఇందిరానగర్‌లో అవెన్యూ ప్లాంటేషన్‌లో మొక్కలు నాటిన కమిషనర్ టి.వెంకన్న**

**మట్టెవాడ, ఆగస్టు 11 (పీపుల్స్ డైరీ):** బాలసముద్రం రెండు పడకల గదుల సముదాయంలో ఏర్పాటు చేసిన సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎస్‌టీపీ)ను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించి వినియోగంలోకి తీసుకురావాలని బల్దియా కమిషనర్ టి.వెంకన్న ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం బాలసముద్రంలోని రెండు పడకల గదుల సముదాయాన్ని సందర్శించిన కమిషనర్ అక్కడి 300 కేఎల్‌డీ సామర్థ్యం గల ఎస్‌టీపీని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా ఏర్పాటు చేసిన ఈ ప్లాంట్‌ను పునరుద్ధరించేందుకు అవసరమైన టెండర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. అనంతరం 59వ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ కాలనీలో నిర్వహించిన అవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని స్థానిక కాలనీ ప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. నగరంలో పచ్చదనం పెంపొందించేందుకు అవెన్యూ ప్లాంటేషన్‌ను ప్రోత్సహించాలని కమిషనర్ వెంకన్న సూచించారు. ఈ పర్యటనలో సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, ఇన్‌చార్జి హార్టికల్చర్ అధికారి లక్ష్మారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మహేందర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్పందన తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ డెలివరీ రంగంలో మంచి ఉపాధి



**కేసముద్రం, ఆగస్టు 11 (పీపుల్స్ డైరీ) :** మున్సిపాలిటీ కేంద్రంలో అమీనాపురంలో నూతనంగా స్థాపించిన డెలివరీ సంస్థ డెలివరీ బాయ్స్ కి ఆహ్వానం పలుకుతుంది. ఈ డెలివరీ సంస్థ హెచ్, ఆర్, ఎం భాస్కర్ మాట్లాడుతూ యువతకు డెలివరీ ఏజెంట్‌గా పనిచేయడం అనేది ఒక మంచి సత్ఫలితాలను ఇచ్చే తక్షణ ఉపాధి మైలురాయిగా ఉన్నప్పుడు అత్యంత ప్రయోజనకరంగా ఉంటుందని ఈ సంస్థలో పనిచేసే వారికి నెలకి 25 వేల నుండి 35 వేల వరకు సంపాదించుకునే అవకాశం లభిస్తుందని అలాగే పార్ట్ టైం, ఫుల్ టైం పని చేసుకోవచ్చని డెలివరీ బాయ్స్ గా చేరాలనుకునేవారు సొంత బైక్ కలిగి ఉండి అలాగే ఒక స్మార్ట్ ఫోన్ తప్పకుండా ఉండాలని తెలిపారు. యువత దృక్కోణంలో ఈ ఉద్యోగానికి ఉన్న సానుకూల అంశాలు, పరిమితులు, దీన్ని ఎలా సమర్థవంతంగా వాడుకోవచ్చో హెచ్‌ఆర్ భాస్కర్ వివరించారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం



**నల్లబెల్లి, ఆగస్టు 11, (పీపుల్స్ డైరీ) :** మండలంలోని మామిండ్లవీరయ్యపల్లి గ్రామంలో తీవ్ర అనారోగ్యంతో మరణించిన నిరుపేద పొన్నర్సు వెంకటేశ్వర్లు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. వెంకటేశ్వర్లు మృతిచెందడంతో అతని అంత్యక్రియలు కూడా నిర్వహించలేని దయనీయ స్థితిలో ఆ కుటుంబం ఉందనే విషయాన్ని నాగరాజుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గోనె శ్రీదేవి, పంతులుపల్లి పాఠశాల హెడ్మాస్టర్ కర్ణకంటి రాంమూర్తి దృష్టికి తీసుకెళ్లారు. బాధిత కుటుంబ పరిస్థితిని గమనించిన రాంమూర్తి వెంటనే స్పందించి, తన స్వంత మండలమైన గీసుకొండలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రముఖ పారిశ్రామికవేత్త అల్లం బాల కిశోర్ రెడ్డికి తెలియజేసి సాయం కోరారు. దాత అల్లం బాల కిశోర్ రెడ్డి ఉదారతతో రూ. 5,000 ల ఆర్థిక సహాయాన్ని పంపించగా, ఆ మొత్తాన్ని స్థానిక నాయకుల సమక్షంలో మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఏడాకుల సంపత్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆసం చంద్రమోళి, ఉపాధ్యాయులు కునమల్ల రాజన్ బాబు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులను కలిసిన నూతన సమ్మి గౌడ్



**కేసముద్రం, ఆగస్టు 11 (పీపుల్స్ డైరీ) :** కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల నూతన అధ్యక్షుడిగా నియమితులైన చిలువేరు సమ్మయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, కేసముద్రం మున్సిపల్ వైస్ చైర్మన్ రామా నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ సునీత వెంకన్న, సీనియర్ నాయకులు, ఎంపీటీసీ, సర్పంచ్ బండారు సుజాత దయాకర్ గౌడ్ , తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గూగులోతు దస్రు నాయక్, జిల్లా స్పోక్స్‌పర్సన్ అంబటి మహేందర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ బండారు పద్మ, వెంకన్న, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నీలం సుహాసిని– దుర్గేష్, లను తదితరులను సమ్మయ్య గౌడ్ కలిసి శాలువాలతో సత్కరించారు. సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో మండల పార్టీ అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన పార్టీ అధిష్ఠానానికి, నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ .సీనియర్ నాయకుల సూచనలు, సలహాలు తీసుకుంటూ వారి అనుభవాన్ని గౌరవిస్తూ అందరినీ సమన్వయం చేసుకుని ముందుకు సాగుతానని అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు సమ్మయ్య గౌడ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీ బలోపేతానికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

# ప్రజల సౌకర్యార్థం రోడ్డు విస్తరణ చేపట్టండి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్**

**కార్పొరేషన్, ఆగస్టు 11 (పీపుల్స్ డైరీ) :** ప్రజల సౌకర్యార్థం రోడ్డు విస్తరణ చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. మంగళవారం హన్మకొండ రాంనగర్ ప్రాంతం లో (పోలీస్ హెడ్ క్వార్టర్స్ వెనుక వైపు) నగర పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత తో కలిసి కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి విస్తరిత ప్రాంతాన్ని పరిశీలించి సమర్థవంతం గా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాం నగర్ ప్రాంతం లో 15 ఫీట్ల రోడ్డు ఉండడం వల్ల వాహనదారులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నట్టు ఫిర్యాదులు అందడం తో పాటు ప్రజాప్రతినిధులు కూడా సమస్య తీవ్రతను తెలియజేసిన నేపథ్యం లో క్షేత్ర స్థాయి లో పరిశీలించడం జరిగిందని ప్రస్తుతం ఉన్న రోడ్డు ను 60 ఫీట్ల వరకు విస్తరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటన లో కలెక్టర్ వెంట బల్దియా కమిషనర్ టి.వెంకన్న ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ మాజీ కార్పొరేటర్ చాడ స్వాతి పోలీసు అధికారులు తదితరులు ఉన్నారు

# పేదలకు మంచి చేయాలనే ధృఢ సంకల్పంతో జనసేనలో చేరా!

**30 ఏళ్లుగా పార్టీ కోసం పని చేసినా గుర్తింపు లేకపోవడం బాధాకరం**

**రాబోయే రోజుల్లో కాంగ్రెస్ నుంచి జనసేన లోకి భారీ చేరికలు**

**జనసేన పార్టీ నాయకులు కరాటే ప్రభాకర్**




**మట్టెవాడ, ఆగస్టు 11 (పీపుల్స్ డైరీ) :** వరంగల్ నగరంలో గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి ఎనలేని కృషి చేశానని, ఎన్నో ఒడిదుడుకులను ఓర్చుకున్నా ఎలాంటి గుర్తింపు లేకపోవడం బాధాకరమని ఇటీవల కాంగ్రెస్ పార్టీ నుంచి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేనలో చేరిన కరాటే ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం శివనగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వరంగల్ జనసేన పార్టీ నాయకులు కరాటే ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు పార్టీ కోసం ఎంతగానో కష్టపడ్డానని, కానీ వరంగల్ తూర్పులో కాంగ్రెస్ పార్టీ మూడు ముక్కలాటలా మారి దిగజారి పోయిందన్నారు. వరంగల్ తూర్పు నుంచి నాయకుడికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి ఇస్తే కనీస గౌరవం, గుర్తింపు లేకుండా వర్గపోరుతో కొందరు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. తూర్పు నియోజక వర్గంలో వచ్చిన పదవులను నీకు ఒకటి నాకు ఒకటి అనే సినిమా టికెట్ల లాగా పంచుకుంటున్నారని ప్రభాకర్ ఎద్దేవా చేశారు. అధికార పార్టీలో ఉన్నప్పటికీ గ్రూపు రాజకీయాల వల్ల తనను ఎన్నో విధాల ఒత్తిళ్లకు గురి చేశారనీ ఆయన ఆరోపించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి వరంగల్ తూర్పులో జనసేన పార్టీలోకి చాలామంది కార్యకర్తలు, యువకులు చేరనున్నారని కరాటే ప్రభాకర్ వెల్లడించారు. పవన్ కళ్యాణ్ కోసం తాను పార్టీలో చేరలేదని, పేదలకు మంచి చేయాలనే ధృఢ సంకల్పంతో జనసేన పార్టీ ఉంది కాబట్టి జనసేనలో చేరడం జరిగిందన్నారు. మా పార్టీ జనసేన అధిష్ఠానం ఏ విధంగా సూచిస్తే ఆ విధంగా పేద ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని కరాటే ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు

**ఉచిత నోట్ బుక్స్ పంపిణీ - డీఐఈఓ డాక్టర్ జి.శ్రీధర్ సుమన్**



**మట్టెవాడ, ఆగస్టు 11 (పీపుల్స్ డైరీ):** జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియేట్ విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేయబడినవని, దీంతో విద్యార్థులకు సదుపాయాలు మెరుగవుతున్నాయని వరంగల్ జిల్లా మాధ్యమిక విద్యాధికారి డాక్టర్ జి.శ్రీధర్ సుమన్ అన్నారు. మంగళవారం నర్సంపేట, గీసుగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు ఉచిత రాతపుస్తకాల(హన్ రూల్డ్ నోట్ బుక్స్) పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఐఈఓ మాట్లాడుతూ విద్యార్థులు రాతపుస్తకాలు లేని కారణంగా రాత అభ్యసనం కోల్పోతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు ఉచిత పాఠపుస్తకాలతో పాటు విద్యార్థులకు రాసుకోవడానికి నోట్ బుక్స్ అందించిం దని తెలిపారు. పాఠ్యపుస్తకాలతో పాటు రాతపుస్తకాలు ఇవ్వడం వల్ల విద్యార్థుల తల్లిదండ్రులకు అదనపు భారం తగ్గనున్నట్లు తెలిపారు. త్వరలో బ్యాగ్స్, షూస్ తదితర అన్ని సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఒక్కో విద్యార్థికి 12 లాంగ్ నోట్ బుక్స్ అనగా ఒక్కో విద్యార్థికి దాదాపు రూ.600 ఆదా కానున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయని అందులో మొత్తం 2,704 విద్యార్థులకు గాను 32,448 నోట్ బుక్స్ పంపిణీ అయినట్లు తెలిపారు. ఈ సంవత్సరం మారిన పాఠ్యాంశాల ప్రకారం 80 మార్కులు వార్షిక పరీక్షల్లో, 20 మార్కులు అంతర్గత మూల్యాంకనం ఉన్నందున అంతర్గత మార్కులకు గాను ఈ నోట్ బుక్స్ ను సద్వినియోగం చేసుకోవాలని, అధ్యాపకులు మారిన పాఠ్యాంశాలు, సిలబస్ బోధనపై పట్టు సాధించాలని శ్రీధర్ సుమన్ సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాళ్లు సంపత్ కుమార్, శోభాదేవి, లైబ్రేరియన్లు, అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కనీసం వీల్‌చైర్లు అందుబాటులో ఉంచరా..?



**నర్సంపేట ఆగస్టు 11, (పీపుల్స్ డైరీ) :** దివ్యాంగులకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు అందించేందుకు ప్రభుత్వం నిర్వహించే 'సదరం' క్యాంప్‌లో కనీస సౌకర్యాలు కరవయ్యాయి. వరంగల్ జిల్లా నర్సంపేటలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన సదరం క్యాంప్‌లో అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పట్టే ఒక దయనీయ ఘటన చోటుచేసుకుంది. సదరం సర్టిఫికేట్ కోసం వచ్చిన శారద అనే దివ్యాంగురాలికి కళాశాల ప్రాంగణంలో కనీసం వీల్ చైర్ కూడా అందుబాటులో లేకుండా పోయింది. దీంతో ఆమె మండుటెండలో, నడవలేని స్థితిలో స్వయంగా తెచ్చుకున్న ఒక చిన్న చక్రాల చెక్కబల్లపై కూర్చుని, తన చేతులతో నేలను నెట్టుకుంటూ గేటు వరకు వెళ్లాల్సి వచ్చింది. ఆసుపత్రి ప్రాంగణంలో అందరూ చూస్తుండగానే ఆమె ఎదుర్కొన్న ఈ నరకయాతన స్థానికులను, తోటి బాధితులను కలచివేసింది. క్యాంప్‌లకు వచ్చే దివ్యాంగుల కోసం కనీసం వీల్ చైర్లు, ర్యాంప్‌లు, సహాయకులను అందుబాటులో ఉంచాలని, అధికారుల నిర్లక్ష్య వైఖరి నశించాలని వికలాంగుల హక్కుల నాయకులు తీవ్రంగా నిరసించారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, సదరం క్యాంప్‌లలో వీల్ చైర్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

# రైతు, కార్మిక, నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలి

**తహసీల్దార్ ద్వారా ప్రధాని నరేంద్ర మోదీకి వినతిపత్రం సమర్పణ**



**నల్లబెల్లి, ఆగస్టు 11 (పీపుల్స్ డైరీ) :** దేశంలో నానాటికీ పెరుగుతున్న నిత్యవసర వస్తువులు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, రైతులు, కార్మికులు మరియు నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఐ, సిపిఎం పార్టీలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ఉభయ కమ్యూనిస్టు పార్టీల మండల కమిటీల ఆధ్వర్యంలో నల్లబెల్లి మండల కేంద్రంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకింది కుమారస్వామి మరియు సిపిఎం నాయకులు కడియాల మనోహర్ పాల్గొని మాట్లాడారు. రైతులకు కల్తీ లేని విత్తనాలు, కాంప్లెక్స్ ఎరువులు అందించాలని, కరువు ప్రాంతాల్లోని రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. వ్యవసాయ ఉత్పత్తులకు సరైన గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కేవలం 35% మాత్రమే పంటలు కొంటామని అనడం రైతు వ్యతిరేక విధానమేనని, రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయాలని, పంట నిల్వల కోసం తగినన్ని గోదాములను నిర్మించాలని డిమాండ్ చేశారు. దశాబ్దాల తరబడి కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేస్తూ కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. ఈ లేబర్ కోడ్లను రాష్ట్రంలో అమలు చేస్తామని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెప్పడం ద్వారా కాంగ్రెస్, బీజేపీ రెండూ కార్మిక వ్యతిరేక పార్టీలేనని తేలిపోయిందని విమర్శించారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మండల తహసీల్దార్ ద్వారా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సమర్పించారు. కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం మండల నాయకులు బొడిగె సమ్మ య్య, మామిళ్ల పెద్ద ఐలయ్య, కడియాల క్రాంతి కుమార్, ఇస్లావత్ రవి, ఆవాల సంపత్రావు, గట్టి పాపయ్య, మర్రి రమేష్, బొడిగె నారాయణస్వామి, దిండు బాబు, కనకం సాగర్, కత్తి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి

**కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్**



**గోవిందరావుపేట, ఆగస్టు 11 (పీపుల్స్ డైరీ) :** ఈనెల 16 రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం పర్యటన విజయవంతం చేయాలని కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షులు పైడా ఆకుల అశోక్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు, మంగళవారశీ మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ అధ్యక్షతన సమావేశం జరిగింది, సమావేశానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటణ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రతి గ్రామంలో అధిక సంఖ్యలో పాల్గొని ఉన్నారు సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ములుగు జిల్లా కార్మికశాఖ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మద్దాల నాగమణి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులైన వృద్ధులందరికీ కొత్త పింఛన్లు మంజూరు చేయాలి



**నల్లబెల్లి, ఆగస్టు 11 (పీపుల్స్ డైరీ) :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కొత్త పింఛన్ల నిబంధనలలో వృద్ధాప్య పింఛన్లను మినహాయించడం అత్యంత బాధాకరమని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి, సామాజిక ఉద్యమ నేత బట్టు సాంబయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు, 'దళిత రత్న' అవార్డు గ్రహీత పరికిరత్నం మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. నల్లబెల్లి మండల కేంద్రంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వంపై పలు డిమాండ్లు చేశారు. ప్రభుత్వం జారీ చేసిన ప్రకటన ప్రకారం వితంతువులు, చేనేత కార్మికులు, డయాలసిస్ బాధితులు, ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులు, ఫైలేరియా బాధితులు, దివ్యాంగులకు మాత్రమే అవకాశమిచ్చి, వయోభారంతో ఉన్న వృద్ధులను మినహాయించడం సరైంది కాదు. మానవతా దృక్పథంతో ఆలోచించి అప్లికేషన్ ఫారమ్ను వెంటనే సవరించాలి. వృద్ధులతో పాటు అర్హులైన అన్ని కేటగిరీల వారికి కొత్త పింఛన్లు అందుబాటులోకి తీసుకురావాలి. గ్రామీణ ప్రాంతాలలో వయసు భారం మీదపడి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద మహిళలు, పురుషులకు పింఛన్ ఎంతో అవసరం. గౌరవప్రదంగా జీవించే హక్కును ప్రభుత్వం కాపాడాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మరియు జనరల్ కేటగిరీలకు చెందిన నిరుపేదలందరినీ అర్హుల జాబితాలో చేర్చి ఆర్థిక చేయూత అందించాలి. రాష్ట్ర ప్రభుత్వం మరియు ఉన్నతాధికారులు ఈ అంశంపై తక్షణమే స్పందించి, ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా సానుకూల నిర్ణయం తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ముచింపుల ఉపసర్పంచ్ బొట్ల దయాకర్ మాదిగ, పాలకుర్తి శారద, కొలగాని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**రూ.7,990 నగదు, 9 సెల్‌ఫోన్లు, రెండు బైక్‌లు స్వాధీనం**

**గణపురం, ఆగస్టు 11 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండలంలోని సీతారాంపురం గ్రామంలో పేకాట స్థావరంపై పోలీసులు దాడి నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు ఆకస్మికంగా దాడి చేశారు. ఈ సందర్భంగా పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని అదుపులోకి తీసుకోగా.. మరో వ్యక్తి పరారైనట్లు తెలిపారు. దాడిలో 9 సెల్‌ఫోన్లు, రెండు బైక్‌లు, రూ.7,990 నగదును స్వాధీనం చేసుకున్నారు. అదుపులోకి తీసుకున్న తొమ్మిది మందిని తదుపరి విచారణ నిమిత్తం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మండలంలో పేకాట, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. గ్రామాల్లో ఎక్కడైనా పేకాట స్థావరాలు నిర్వహిస్తున్నా, ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరుగుతున్నా ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్టవిరుద్ధ కార్యకలాపాల నియంత్రణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## మిత్రురాలి కుటుంబాన్ని పరామర్శించిన తోటి మిత్రులు

**20 ఏళ్లుగా ఆపదలో ఉన్న తోటి మిత్రులకు ఆపన్నహస్తం**



**శాయంపేట, ఆగస్టు 11 (పీపుల్స్ డైరీ) :** తోటి మిత్రులకు ఆపద వచ్చినప్పుడు 'మేమున్నాం' అంటూ అండగా నిలుస్తున్నారు మండలం లోని పెద్దకొడపాక పాఠశాలలో 1996--97లో చదువుకున్న విద్యార్థులు. గత 20 ఏళ్లుగా తమతో చదువుకున్న మిత్రులు ఎవరైనా ఆపదలో ఉంటే తమవంతు సహాయ సహకారాలు అందిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు. అందులో భాగంగా తమ తోటి మిత్రురాలు ఏదుల శ్రీలత తండ్రి ఇటీవల అకాల మరణం చెందడంతో ఆమె కుటుంబాన్ని మిత్రులంతా పరామర్శించారు. శ్రీలతను ఓదార్చి, కుటుంబానికి అండగా నిలిచారు. తమ వంతు సహాయంగా ఒక క్వింటా బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ పాఠశాలలో కలిసి చదువుకున్న తమ మిత్రులందరికీ ఆపద సమయంలో అండగా నిలుస్తూ, ఒకరికి ఒకరం సహాయ సహకారాలు అందించుకుంటున్నామని తెలిపారు. మిత్రుల ఐక్యతను, సేవా భావాన్ని గ్రామస్తులు అభినందించారు.

## రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

**దొడ్డే శంకర్ మాదిగ**



**చిట్యాల, ఆగస్టు11 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ రాష్ట్రంలో రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకంలో పనిచేస్తున్న ఆరోగ్యశ్రీ ఉద్యోగులందర్నీ పర్మినెంట్ చేయాలని ఎమ్మార్పీఎస్ చిట్యాల మండల అధ్యక్షులు దొడ్డే శంకర్ మాదిగ అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అంకితభావంతో దారిద్ర రేఖకు దిగువన గల పేద కుటుంబాలతో పాటు ఉద్యోగులకు జర్నలిస్టులకు రిటైర్డ్ పెన్షన్ దారులకు అందరికీ తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వైద్య సేవలు అందిస్తున్న ఆరోగ్యశ్రీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కోటి రూపాయల ఇన్సూరెన్స్ కల్పించడంతోపాటు హెల్త్ కార్డులు పెన్షన్ గ్రాడ్యుటి సామాజిక భద్రత పథకాలు వర్తింప చేయాలని కోరారు. ఆరోగ్యశ్రీ పథకంలో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న ఉద్యోగులందరికీ వేతనాలు పెంచి వారిని పర్మినెంట్ చేయాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందన్నారు. కరోనా లాంటి కష్ట సమయంలో ఆరోగ్యశ్రీ ఉద్యోగులు తమ ప్రాణాలను పణంగా పెట్టి రోగులకు వైద్య సేవలు అందించారని గుర్తు చేశారు.

# తూములు తెరిపించిన బీఆర్ఎస్ పోరాటం!

**రామప్ప నుంచి గ్రావిటీ కెనాల్‌తో గణపసముద్రం నింపాలి**

**మిషన్ భగీరథపై కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలు అవగాహన రాహిత్యం**

**రైతులకు నీటి విషయంలో మళ్లీ ఆటంకమొస్తే ఉద్యమం ఉధృతం**

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఒత్తిడితోనే తూములు తెరిచారు...**

**భూపాలపల్లి మాజీ మార్కెట్ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహా రావు**



**గణపురం, ఆగస్టు 11 (పీపుల్స్ డైరీ) :** రైతులకు సాగునీటిని అందించడం కోసం బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన పోరాటం ఫలించిందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి, భూపాలపల్లి మాజీ మార్కెట్ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గణపసముద్రం చెరువు తూముల వద్ద నీటి విడుదలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ప్రభుత్వంపై, ఇరిగేషన్ అధికారులపై తీసుకువచ్చిన ఒత్తిడి ఫలితంగానే గణపురం చెరువు కాలువల తూములు తెరిచి నీటిని విడుదల చేశారని తెలిపారు. రైతులకు సాగునీరు అందేలా కాలువలను పూర్తిస్థాయిలో తెరిచి నీటిని అందించాలని డిమాండ్ చేశారు. గణపురం చెరువును రామప్ప చెరువులోకి వచ్చే దేవాదుల జలాలతో గ్రావిటీ కెనాల్ ద్వారా నింపే చర్యలు చేపట్టాలని కోరారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న గండ్ర వెంకటరమణా రెడ్డి రామప్ప నుంచి గణపురం గణపసముద్రం చెరువుకు నీటిని తీసుకురావడానికి ఉన్న సమస్యలను గుర్తించి, వంగపల్లి నుంచి గ్రావిటీ కెనాల్ ద్వారా నీరు రావడానికి సమయం ఎక్కువ పడుతుందని భావించి రామప్ప నుంచి నేరుగా గణపురం గణపసముద్రం చెరువుకు గ్రావిటీ కెనాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించారని తెలిపారు. ఇందుకు అవసరమైన నిధులను మంజూరు చేయించి టెండర్ ప్రక్రియను సైతం పూర్తి చేయించారని పేర్కొన్నారు. అయితే ప్రస్తుత ఎమ్మెల్యే ఆ పనులను పక్కన పెట్టడంతోనే గణపసముద్రంకు సాగునీటి విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపించారు. గణపురం చెరువు ద్వారా పలు మండలాలకు మిషన్ భగీరథ తాగునీటిని అందిస్తున్న విషయాన్ని కొందరు కాంగ్రెస్ నాయకులు సరిగా అర్థం చేసుకోకుండా మాట్లాడుతున్నారని పోలుసాని విమర్శించారు. మిషన్ భగీరథ ద్వారా అన్ని మండలాలకు తాగునీటిని అందించడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని చెప్పడం అవగాహన రాహిత్యానికి నిదర్శనమన్నారు. తాగునీటి అవసరాలతో పాటు రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకునే రామప్ప నుంచి గ్రావిటీ కెనాల్ ద్వారా గణపురం చెరువును ఎప్పటికప్పుడు నిండుగా ఉంచేలా గతంలో ప్రణాళిక రూపొందించారని వివరించారు. కరోనా సమయంలో యాసంగి పంటకు సాగునీరు అందించే విషయంలో అప్పటి పరిస్థితుల్లో అభ్యంతరాలు వ్యక్తమైనప్పటికీ, గండ్ర వెంకటరమణా రెడ్డి రామప్ప చెరువు నుంచి గ్రావిటీ కెనాల్ ద్వారా గణపసముద్రం చెరువును నింపి రైతులకు సాగునీరు అందించారని పోలుసాని గుర్తుచేశారు. రైతుల పట్ల ఆయనకు ఉన్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమన్నారు. ప్రస్తుతం రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం, ఇరిగేషన్ అధికారులు స్పందించి గణపసముద్రం చెరువుకు నిరంతరాయంగా నీటిని అందించాలని కోరారు. రైతులకు నీటి విడుదల విషయంలో మళ్లీ ఎలాంటి ఆటంకాలు సృష్టించినా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్దఎత్తున పోరాటం చేస్తామని పోలుసాని హెచ్చరించారు. రైతులకు సాగునీరు అందించడం ప్రభుత్వ బాధ్యత అని, గణపురం చెరువును పూర్తి స్థాయిలో నింపేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పరుశురాంపల్లి సర్పంచ్ ఉడుత సాంబయ్య యాదవ్, మాజీ సర్పంచ్ కట్ల శంకరయ్య, మాజీ గ్రామశాఖ అధ్యక్షులు హఫీజ్, చెన్నావోయినా కృష్ణ, సీనియర్ నాయకులు మామిండ్ల సాంబయ్య యాదవ్, గాజర్ల చింటూ గౌడ్, బోట్ల స్వామి, పాశికంటి రామకృష్ణ, పబ్బ రవీందర్, వేల్పుల రాజయ్య, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల మంజూరుకు 31లోగా దరఖాస్తులు సమర్పించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**




**చిట్యాల, ఆగస్టు 11 (పీపుల్స్ డైరీ) :** చేయూత సామాజిక భద్రత పింఛన్ల మంజూరుకు ఆగస్టు 31లోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో కలెక్టర్ చాంబర్ నందు చేయూత సామాజిక భద్రత పింఛన్లు మంజూరుకు దరఖాస్తులు చేయు అంశంపై డీఆర్డీఓతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత సామాజిక భద్రత పింఛన్ల పథకంలో భాగంగా అర్హులైన కొత్త లబ్ధిదారులకు పింఛన్లు మంజూరుకు దరఖాస్తు లు స్వీకరించాలని తెలిపారు. ఒంటరి మహిళలు వితంతువులు, దివ్యాంగులు కల్లు గీత కార్మికులు చేనేత కార్మికులు, బోదకాలు తలసేమియా సికిల్ సెల్ డిసీజ్ హిమోఫిలియా వంటి రక్త రుగ్మతలతో బాధపడుతున్న వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల గ్రామసభలు ప్రజావాణి కార్యక్రమాల్లో ఇప్పటికే అవసరమైన ఆధారాలతో దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. అర్హులైన వారు అవసరమైన ధృవీకరణ పత్రాలతో తమ దరఖాస్తులను ఎంపీడీఓలు మున్సిపల్ కమిషనర్లు వద్ద సమర్పించి తప్పనిసరిగా రసీదు పొందాలని కలెక్టర్ సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ నిర్ణీత గడువులోగా అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిఆర్డీఓ బాలకృష్ణ డిపిఎం రవి తదితరులు పాల్గొన్నారు.

## చలివాగు నీటిని తక్షణమే విడుదల చేయాలి

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**

**శాయంపేట, ఆగస్టు 1,(పీపుల్స్ డైరీ) :** కరువు తెచ్చిన కాలం రైతుల పాలిట శాపంగా మారిందని, ప్రాజెక్టులో నీళ్లు ఉన్నా నీటిని విడుదల చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి మండిపడ్డారు. చలివాగు ప్రాజెక్టు నుంచి ఆయకట్టు ప్రాంతాలకు తక్షణమే నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శాయంపేట మండలం లోని జోగంపల్లి గ్రామ శివారులో గల చలివాగు ప్రాజెక్టును సందర్శించి పంప్ హౌస్ ల పనితీరును పరిశీలించారు. 9 పంపు హౌస్ లు ఉండగా 6 మాత్రమే పని చేస్తున్నాయని మిగతా మూడు పంపు హౌస్ లు కూడా పనిచేస్తే సాగు ,తాగునీరుకు ఇబ్బంది ఉండదన్నారు. ఇక్కడ ఉన్న రైతులను వారి ఇబ్బందుల ను వారి పంట పొలాల దీనస్థితిని చూసి కూడా ఎక్క డో ఉన్న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని ఇక్కడి నుండి నీటిని మళ్లించడం ఈ ప్రాంత ప్రజలను మోసం చేయడమేనని మండిపడ్డారు. ఈ విషయం పట్ల స్థానిక ఎమ్మెల్యే నిమ్మకు నీరెత్తినట్టుగా ఉండడం ఆయన పనితీరుకు నిదర్శనం అన్నారు. ఇకనైనా రైతుల పంట పొలాలకు నీరు అందించాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



**ఏన్కూరు, ఆగస్టు 11 (పీపుల్స్ డైరీ) :** మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు టి ఎల్ పేట గ్రామానికి చెందిన కళ్యాణపు వెంకటేశ్వరరావు మృతి పట్ల వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, జిల్లా నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు, సంతాపం వ్యక్తం చేశారు. మంగళవారం కళ్యాణపు వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు .కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతినీ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ లచ్చిరాం నాయక్ ,కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు స్వర్ణ నరేందర్ ,మేడా ధర్మారావు, సీతారాములు, సామేలు ,నరేష్ ,అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ నీటి సామర్థ్యంతో వచ్చే పంటలను వేసుకోవాలి



**ఏన్కూరు, ఆగస్టు 11 పీపుల్స్ డైరీ) :** నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి నీళ్లు వచ్చే అవకాశం లేనందున రైతులు అప్రమత్తతతో తక్కువ నీటి సామర్థ్యంతో వచ్చే పంటలను వేసుకోవాలని ఇరిగేషన్ డిఈ కిషోర్ కోరారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయం నందు సమావేశం జరిగింది మండలంలో ఉన్న చెరువులలోనీ నీరు కేవలం తాగు నీటి కోసం వినియోగిస్తామని తెలిపారు. సాగునీరు వచ్చే అవకాశాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ భాగ్యశ్రీ, ఏవో నరసింహారావు, ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ రోహిత్ పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు శిక్షణ



**ఏన్కూరు, ఆగస్టు 11 (పీపుల్స్ డైరీ) :** ఏన్కూరులో మంగళవారం ఏన్కూరు ,తిమ్మారావుపేట, చీమలపాడు సెక్టార్ పరిధిలోని అంగన్వాడి టీచర్లకు మానవ అక్రమ రవాణా నిరోధానికి తీసుకోవలసిన చర్యలపై శిక్షణా కార్యక్రమం జరిగింది. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఈ శిక్షణ జరిగింది. రిసోర్స్ పర్సన్ లు భూపాల్ ,హరీష్ శిక్షణ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు బక్కమ్మ, రమణ పాల్గొన్నారు.

# జాతీయ జెండాలతో కదం తొక్కిన విద్యార్థులు

**బీజేపీ ఆధ్వర్యంలో విద్యార్థులతో భారీ యాత్ర - బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దుప్పటి భద్రయ్య**

**గణపురం, ఆగస్టు 11 (పీపుల్స్ డైరీ) :** జాతీయ జెండాలతో విద్యార్థుల కదం తొక్కారు. దేశభక్తి నినాదాలతో మండల కేంద్రం మార్మోగింది. బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం గణపురం మండల కేంద్రంలో విద్యార్థులతో భారీ తిరంగా యాత్ర నిర్వహించారు. బీజేపీ గణపురం మండల ప్రభారి, జిల్లా కార్యదర్శి శివనాత్రి వేణు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దుప్పటి భద్రయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భద్రయ్య మాట్లాడుతూ... జాతీయ పతాకం దేశానికి గర్వకారణమని త్రివర్ణ పతాకం ప్రతి భారతీయుడిలో దేశభక్తిని, జాతీయ స్ఫూర్తిని నింపే నిరంతర ప్రేరణ శక్తి అని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుతో కేంద్ర ప్రభుత్వం 2022 నుంచి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. కోట్లాది మంది ప్రజలను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేస్తూ జాతీయ భావాన్ని మరింత బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది కూడా 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో పాటు తిరంగా యాత్రల ద్వారా దేశభక్తి భావాన్ని చాటాలని కోరారు. వికసిత్ భారత్ నిర్మాణం కోసం ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతగా భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ సమైక్యత భావాలను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర నాయకులు మంద మహేష్, సీనియర్ నాయకులు మండల నాయకులు మాదాసు మొగిలి, మాడిశెట్టి సాంబ శివుడు, సోమ దామోదర్, ఒద్దుల రాందాస్, మహిళా మోర్చా నాయకురాలు బొల్లం అరుణ, గొర్రె రవి, జన్నె ప్రశాంత్, ల్యాదల్ల నరేష్, వేముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఏజెన్సీ గీత కార్మికులకు రూ.2 వేల పెన్షన్ ఇవ్వాలి



**పినపాక, ఆగస్టు 11, (పీపుల్స్ డైరీ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలో ఏజెన్సీ ప్రాంతాల్లో పినపాక, కరకగూడెం మండలాల్లో నివసిస్తున్న గీత కార్మికులకు కూడా నెలకు రూ.2 వేల పెన్షన్ అందించాలని పినపాక మండల గౌడ సంఘం అధ్యక్షుడు కొంపెల్లి మల్లేష్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పినపాక మండలంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో అనేక మంది గీత కార్మికులు జీవనం సాగిస్తున్నారని ఆయన తెలిపారు. అయితే సొసైటీ సభ్యత్వం లేకపోవడం, సభ్యత్వం లేని కారణంగా 50 సంవత్సరాలు నిండినప్పటికీ పలువురు గీత కార్మికులకు పెన్షన్ అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జనరల్ ఏరియా, ఏజెన్సీ ఏరియా అనే తేడా లేకుండా రాష్ట్రంలోని 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికుడికి ప్రభుత్వం పెన్షన్ అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గీత కార్మికుల అర్హతను ఆధార్ కార్డును ప్రామాణికంగా తీసుకుని గుర్తించాలని సూచించారు. ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ కుటుంబాలను పోషిస్తున్న గీత కార్మికులకు వృద్ధాప్యంలో ప్రభుత్వం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు.

# అట్రాసిటీ చట్టం అమలులో ప్రతి అంశంపై చర్యలు తీసుకుని నివేదిక ఇవ్వాలి



**బాధితులకు పరిహారం విడుదలలో జాప్యం చేయొద్దు**

**సివిల్ రైట్స్ డేలో అట్రాసిటీ చట్టంపై విస్తృత అవగాహన కల్పించాలి**

**కేసుల దర్యాప్తు, కోర్టు కేసుల ఫాలో అప్ పై ప్రత్యేక దృష్టి సారించాలి**

**కలెక్టరేట్ లో జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మానిటరింగ్ కమిటీ సమావేశం**

**ఖమ్మం, ఆగస్టు 11 (పీపుల్స్ డైరీ) :** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలుకు సంబంధించి జిల్లా, మండల, గ్రామ స్థాయిలో గుర్తించిన ప్రతి సమస్యను పరిష్కరించి, తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ కమీషనర్ సునీల్ దత్‌తో కలిసి జిల్లా కలెక్టర్, జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముందుగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు తీరుపై ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా స్థాయిలో సమీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా, మండల, గ్రామ స్థాయిలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సమావేశంలో కమిటీ సభ్యులు ప్రస్తావించిన ప్రతి అంశంపై సంబంధిత అధికారులు తప్పనిసరిగా చర్యలు తీసుకుని యాక్షన్ టేకెన్ రిపోర్ట్ సమర్పించాలని స్పష్టం చేశారు. ప్రతి నెల మండల స్థాయిలో నిర్వహించే సివిల్ రైట్స్ డే కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. తహసీల్దార్లు, పోలీస్ అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమాలను నిర్వహించాలని, ప్రతి మండలంలో కనీసం 100 మంది పాల్గొనేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మానిటరింగ్ కమిటీ సభ్యులకు గుర్తింపు కార్డులు జారీ చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ గుర్తింపు కార్డులు కేవలం సభ్యుల గుర్తింపు కోసం మాత్రమేనని, ఎలాంటి ప్రోటోకాల్ లేదా ప్రాధాన్యత కల్పించేందుకు కాదని స్పష్టం చేశారు. కమిటీ సభ్యులు సివిల్ రైట్స్ డే కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు చట్టంపై అవగాహన కల్పించాలని సూచించారు. మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ వంటి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తమకు తెలిసిన ఎవరైనా మాదకద్రవ్యాల వంటి కొత్త అలవాట్లకు గురైతే అధికారులకు సమాచారం అందించాలని, వారికి అవసరమైన సహాయం అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ పాఠశాలలను సందర్శించి చేసిన సిఫార్సులను పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా అమలు చేసేందుకు ప్రయత్నిస్తామని కలెక్టర్ తెలిపారు. సంబంధిత అధికారులు అవసరమైన సిఫార్సులు, నివేదికలను అందించాలని సూచించారు. పేదలు, అణగారిన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని కలెక్టర్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు ప్రభుత్వం మంజూరు చేసిన పరిహారం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైన వెంటనే అర్హులైన బాధితులకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిహారం వెంటనే విడుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పోలీసుల విచారణ పూర్తై నివేదిక అందిన తర్వాత ఏ ఫైలును పెండింగ్‌లో ఉంచరాదని, పరిహారం ఫైళ్లను ప్రాధాన్యత ప్రాతిపదికన వెంటనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం క్రింద నమోదైన అన్ని కేసుల పురోగతిని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. కోర్టుల్లో ఉన్న అన్ని కేసులను సమర్థవంతంగా ఫాలోఅప్ చేయాలని, బాధితులకు సకాలంలో న్యాయం అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సిపి సునీల్ దత్ మాట్లాడుతూ... 2026 సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం క్రింద 62 ఫిర్యాదులు అందాయని తెలిపారు. విచారణ అనంతరం 9 ఫిర్యాదులు తప్పుడు ఫిర్యాదులుగా తేలాయని, 53 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టానికి సంబంధించిన కేసుల్లో ఛార్జ్‌షీట్ దాఖలు చేసి, కేసుల దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి, బాధితులకు సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మానిటరింగ్ కమిటీ సభ్యులు ఖమ్మం జిల్లాలో 101 ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు బీఏఎస్ పథకాన్ని విస్తరించినందుకు జిల్లా కలెక్టర్‌ను అభినందించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలను ప్రశంసించారు. సమావేశంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజయలక్ష్మి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఎస్సీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, ఎస్సీ కార్పొరేషన్ ఇడి ముజాహిద్, డిఆర్డిఓ శ్రీరామ్, డిఎంహెచ్ఓ డాక్టర్ రామారావు, హౌసింగ్ పీడీ శ్రీనివాస్, డి.డబ్ల్యు.ఓ, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస రావు, సంబంధిత కమిటీ సభ్యులు, తదితరులున్నారు.



# భూ రీ-సర్వేతో ప్రతి భూమికి డిజిటల్ మ్యాప్ తో కూడిన భూధార్ కార్డులు

**సత్తుపల్లి నియోజకవర్గం బేతుపల్లి, నారాయణపురం, గంగారం గ్రామాలలో నిర్వహిస్తున్న భూ రీ-సర్వే ను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన కలెక్టర్**

**ఖమ్మం, ఆగస్టు 11 (పీపుల్స్ డైరీ) :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ రీ-సర్వే ద్వారా రైతుల భూములపై ఉన్న వివాదాలు, విస్తీర్ణ వ్యత్యాసాలు, రికార్డులలోని లోపాలను ఎవరికి అన్యాయం జరగకుండా పారదర్శకంగా భూసమస్యలు పరిష్కారం కావలనేది ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గం లో మంగళవారం జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. బేతుపల్లి రెవెన్యూ పరిధిలోని గ్రామాలలో ప్రభుత్వం చేపట్టిన భూ రీ-సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గంగారం గ్రామంలో పంట పొలాలలో గట్టు వెంబటి నడుచుకుంటూ వెళ్లి రైతుల సమక్షంలో నిర్వహిస్తున్న రీ-సర్వే ను పరిశీలించారు. బేతుపల్లి, అనంతరం నారాయణ పురం గ్రామాల్లో జరుగుతున్న భూ రీసర్వే ప్రక్రియ పరిశీలించి రైతులతో కలెక్టర్ నేరుగా ముచ్చటించి సర్వేపై వారి అభిప్రాయాలను తెలుసుకొని రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడు తూ... సత్తుపల్లి నియోజకవర్గంలో బేతుపల్లి రెవెన్యూ పరిధిలోని గంగారం, బేతుపల్లి నారాయణపురం, రామగోవిందపురం, యం.వి. పాలెం, రామనగర్, పాకాలగూడెం గ్రామాలలో సుమారు 12 వేల ఎకరాలకు భూ సర్వే కొనసాగుతుందని, 10టీమ్ లలో ఇప్పటి వరకు 4 వేల ఎకరాల రైతుల భూములను రీ-సర్వే పూర్తి చేశామని కలెక్టర్ వివరించారు. ప్రతి మనిషికి అధార్ లాగా అధునిక యాంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానం తో చేసున్న భూ సర్వే ద్వారా ప్రతి రైతు భూమికి డిజిటల్ మ్యాప్ తో కూడిన భూధార్ కార్డు ఉంటుందని తెలిపారు. గ్రామంలోని రైతులకు గతంలో కొంత మందికి పట్టాదారు పాస్ పుస్తకాలు లేకపోవడం, అన్లైన్ ప్రక్రియలో పేర్లు నమోదు కాకపోవడం, రికార్డుల్లో ఉన్న విస్తీర్ణానికి భూమిపై ఉన్న విస్తీర్ణానికి తేడాలు ఉండడం వంటి అనేక సమస్యలు రైతులు ఎదుర్కుంటున్న వారికి, అలాగే ఉన్న భూ విస్తీర్ణము కొంతమందికి తక్కువగా నమోదు కాగా, మరికొందరికి ఎక్కువగా నమోదైన సందర్భాలు కూడా ఉన్నాయని, రీ-సర్వే ద్వారా అలాంటి అన్ని లోపాలను రీ సర్వే ద్వారా సరిచేస్తామని అన్నారు. గ్రామంలోనీ ప్రతి రైతుకు 48 గంటల ముందుగానే నోటీసులు జారీ చేసి, రైతుల సమక్షంలోనే వారి పొలాలను కొలుస్తామని కలెక్టర్ తెలిపారు. రైతులు స్వయంగా తమ భూమి హద్దులను చూపిస్తారని, పక్కనే ఉన్న రైతులను కూడా పిలిచి పంచనామా నిర్వహించి హద్దులను నిర్ధారిస్తామని వివరించారు. భూ సర్వే కు నోటీసు ఇచ్చిన రైతులు వారి కుటుంబంలో భూ హక్కుదారులు, పట్టా పాస్ బుక్ లో భూమి ఉన్న వారు అందరూ తప్పకుండా స్వయంగా సర్వేకు వచ్చి పూర్తి వివరాలు తెలియజేసి, సహకరించాలని కలెక్టర్ కోరారు. సర్వే పూర్తయ్యాక ఎంత విస్తీర్ణం నమోదైందో రైతులకు అక్కడికక్కడే తెలియజేస్తామని చెప్పారు. రైతులకు సందేహం ఉన్న మరొక్కసారి, రైతులు విశ్వసించే వరకు పారదర్శకంగా భూ రీ సర్వే చేసి వారితో స్వయంగా ఉన్న భూమి విస్తీర్ణముకు సంతకం కూడా తీసుకుంటామని అన్నారు. భూ రీ-సర్వే మొత్తం ప్రక్రియ పూర్తిగా క్షేత్ర స్థాయిలో భూ హక్కుదారిని సమక్షంలో జరుగుతుందని, రైతుల హక్కులకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులు అపోహలకు గురికాకుండా అధికారులు అందించే సమాచారాన్ని నమ్మకంతో భూ రీ-సర్వే కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలని కోరారు. సర్వే అనంతరం గ్రామాల్లో భూ వివరాలను ప్రకటించి, వివరాలను గ్రామ పంచాయతీ, తహసీల్దారు కార్యాలయాలలో నోటీస్ బోర్డులో ఉంచుతామని, ఏలాంటి అభ్యంతరాలు ఉన్న గడువు ఇస్తామని, అభ్యంతరాలు స్వీకరించి పరిష్కరించిన తర్వాత వివరాలను పూర్తిస్థాయిలో ఆన్‌లైన్‌లో నమోదు చేసి భూధార్ కార్డులు జారీ చేస్తామని పేర్కొన్నారు. రీ-సర్వే పూర్తయిన తర్వాత భవిష్యత్తులో భూ వివాదాలు గణనీయంగా తగ్గి రైతులకు శాశ్వత భద్రత కలుగుతుందని కలెక్టర్ దివాకర టీఎస్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట సత్తుపల్లి తహసీల్దారు సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ లు, సంబంధిత అధికారులు, రైతులు తదితరులున్నారు.



## 22వ వార్డులో మెగా హెల్త్ క్యాంప్

**ఇల్లందు, ఆగస్టు 11 (పీపుల్స్ డైరీ) :** వర్షాకాలంలో దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు ఇల్లందు పట్టణంలోని 22వ వార్డులో మంగళవారం మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. స్థానిక నాయకులు, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరానికి వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. క్యాంప్‌కు ముఖ్య అతిథిగా హాజరైన కొర్లపాటి శివ కిరణ్ మాట్లాడుతూ వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ఇళ్ల చుట్టూ నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొబ్బరి బొండాలు, ప్లాస్టిక్ గ్లాసులు, ఖాళీ బాటిళ్లు తదితరాల్లో నీరు నిల్వ ఉంటే దోమలు వృద్ధి చెందుతాయని, వాటిని వెంటనే తొలగించాలని కోరారు. ఇంటి పరిసరాల్లోని గుంతల్లో నీరు నిల్వ కాకుండా చూడాలని సూచించారు. శిబిరంలో జ్వరం, దగ్గు, జలుబు, ఒళ్లునొప్పులతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. షుగర్, బీపీ స్క్రీనింగ్‌తో పాటు అవసరమైన మందులను పంపిణీ చేశారు. క్యాంపులో ఏఎన్ఎంలు కే. లక్ష్మి, కే. కనకరత్న, హెల్త్ అసిస్టెంట్ బి. లాల్‌సింగ్, ఆశా వర్కర్లు ఎస్. విజయకుమారి, ఎ. సువాలితో పాటు స్థానిక యువకులు పాల్గొని సేవలందించారు.

## కొండాపూర్‌లో చోరీ కలకలం

**తాళం పగులగొట్టి ఇంట్లోకి చొరబాటు.. : బంగారం, వెండి అపహరణ**



**గణపురం, ఆగస్టు 11 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండలంలోని కొండాపూర్ గ్రామంలో చోరీ ఘటన కలకలం రేపింది. గుర్తుతెలియని వ్యక్తులు ఓ ఇంటి తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించి బంగారం, వెండిని అపహరించుకెళ్లారు. బాధితుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కొండాపూర్ గ్రామానికి చెందిన దానం సమ్మయ్య, ఆయన భార్య సోమవారం ఉదయం పొలం పనులకు వెళ్లారు. సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చేసరికి ఇంటి తాళం పగులగొట్టి కనిపించింది. దీంతో ఆందోళనకు గురైన వారు ఇంట్లోకి వెళ్లి పరిశీలించారు. బీరువాను తెరిచి చూడగా అందులో భద్రపరిచిన 15 గ్రాముల బంగారం, 20 తులాల వెండి కనిపించలేదు. దీంతో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు గుర్తించి మంగళవారం గణపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ అశోక్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీమ్ తో వేలిముద్రలు, ఇతర ఆధారాలను సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# భూమి డీల్.. పెట్రోల్ హైడ్రామా!

**రూ.16 లక్షల విక్రయ ఒప్పందమే వివాదానికి కారణమా?**

**తహసీల్దార్ కార్యాలయం వద్ద యువకుడి ఆత్మహత్యాయత్నం**

**అడ్వాన్స్ డబ్బుల విషయంలో ఇరువర్గాల మధ్య వివాదం**

**కేసముద్రం, ఆగస్టు 11 (పీపుల్స్ డైరీ) :** భూమి విక్రయానికి సంబంధించిన డబ్బుల వివాదం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఏకంగా తహసీల్దార్ కార్యాలయం వద్ద ఓ యువకుడు ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు యత్నించడం నెక్కొండ మండలంలో కలకలం రేపింది. స్థానికులు, అధికారులు అప్రమత్తమై అడ్డుకోవడంతో పెను ప్రమాదం తప్పినట్లు సమాచారం. బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. నెక్కొండ మండలం నాగారం గ్రామానికి చెందిన పరకాల అమృతమ్మ, ఆమె భర్త చిన్న కొమురయ్యకు సంబంధించిన భూమిని ఓ వ్యక్తి రూ.16 లక్షలకు కొనుగోలు చేసేందుకు ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. ఒప్పందంలో భాగంగా రూ.లక్ష అడ్వాన్స్‌గా చెల్లించినట్లు పేర్కొన్నారు.



అయితే కుటుంబ పరిస్థితులు, కుటుంబ సభ్యుల అభ్యంతరాల కారణంగా భూమిని విక్రయించలేమని చెప్పినట్లు తెలిపారు.

### అడ్వాన్స్ తిరిగి ఇచ్చే విషయంలో వివాదం

భూమి విక్రయాన్ని రద్దు చేసుకుంటామని, తీసుకున్న అడ్వాన్స్ మొత్తాన్ని తిరిగి ఇస్తామని చెప్పినప్పటికీ డబ్బుల విషయంలో ఇరువర్గాల మధ్య వివాదం ఏర్పడినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. రూ.లక్ష అడ్వాన్స్ వ్యవహారానికి సంబంధించి రూ.2 లక్షలు తీసుకున్నట్లు కూడా కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ఈ డబ్బుల వివాదమే చివరకు తీవ్ర ఉద్రిక్తతకు దారితీసినట్లు పేర్కొన్నారు.

### అధికారుల ఎదుటే ఆత్మహత్యాయత్నం

ఈ వ్యవహారంపై మాట్లాడేందుకు తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన సమయంలో యువకుడు తన వెంట తెచ్చుకున్న పెట్రోల్‌ను ఒంటిపై పోసుకుని ఆత్మహత్యకు యత్నించినట్లు తెలుస్తోంది. దీంతో కార్యాలయం పరిసరాల్లో ఒక్కసారిగా కలకలం రేగింది. అక్కడున్న వారు స్పందించి యువకుడిని అడ్డుకున్నట్లు సమాచారం.

### విచారణతోనే అసలు విషయం వెలుగులోకి..

భూమి కొనుగోలు ఒప్పందం ఎవరెవరి మధ్య జరిగింది? రూ.లక్ష అడ్వాన్స్‌గా ఇచ్చినట్లు చెబుతున్న వ్యవహారంలో రూ.2 లక్షల ప్రస్తావన ఎందుకు వచ్చింది? భూమి విక్రయాన్ని అడ్డుకున్న కుటుంబ సభ్యుల అభ్యంతరాలు ఏమిటి? యువకుడు ఆత్మహత్యాయత్నం చేసే పరిస్థితి ఎందుకు ఏర్పడింది? అన్న ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది. భూమి కొనుగోలు చేయాలనుకున్న వ్యక్తి ఎవరు? ఇరువర్గాల మధ్య జరిగిన ఒప్పందానికి సంబంధించిన ఆధారాలేమిటి? నగదు లావాదేవీలు ఎలా జరిగాయి? అనే అంశాలపై పోలీసులు, రెవెన్యూ అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టాల్సిన అవసరం ఉంది. ఘటనకు దారితీసిన పూర్తి కారణాలు అధికారుల విచారణలో తేలే అవకాశం ఉంది.



## ఎన్నికల్లో విజయం సాధించిన సిబ్బందికి సీపీ అభినందనలు

**ఖమ్మం, ఆగస్టు 11 (పీపుల్స్ డైరీ) :** ఖమ్మం పోలీస్ అసోసియేషన్ ఎన్నికల్లో ఘన విజయం సాధించి, నూతన కార్యవర్గంగా ఎన్నికైన పోలీసు అధికారులకు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. ఎన్నికల్లో విజయం సాధించి ఏర్పడిన నూతన కార్యవర్గం మంగళవారం పోలీస్ కమిషనర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... పోలీస్ శాఖ గౌరవాన్ని మరింత పెంచేలా వ్యవహరించాలని, పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేసేలా తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తారని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ సాంబరాజు, ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్ పాల్గొన్నారు.

## విష ధాన్యంతో 40కిపైగా పావురాల మృతి

**వీరయ్యపల్లిలో ఘటన.. పోలీసులకు ఫిర్యాదు**



**గణపురం, ఆగస్టు 11 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని చెల్పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని వీరయ్యపల్లిలో దారుణ ఘటన చోటుచేసుకుంది. గుర్తుతెలియని వ్యక్తులు విషం కలిపిన ధాన్యాన్ని చల్లడంతో 40కి పైగా పావురాలు మృతి చెందాయి. బాధితు డు నల్ల మహేష్ తెలిపిన వివరాల ప్రకారం... గత ఎనిమిదేళ్లుగా తన ఇంట్లో పావురాలను ఎంతో ఆప్యాయంగా పెంచుకుంటున్నారు. మంగళవారం ఉదయం ఇంటి ముందు గుర్తుతెలియని వ్యక్తులు విషం కలిపిన ధాన్యాన్ని చల్లారు. అది తిన్న పావురాలు కొద్దిసేపటికే విలవిలలాడుతూ అక్కడికక్కడే మృతిచెందాయి. దీంతో బాధిత రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఏ హానీ చేయని మూగజీవులపై విషప్రయోగానికి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరుతూ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT RATNA GRAPHICS, 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPP : POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013, PUBLISHED AT H.NO. 3-4-396, NEW RAYAPURA, HANAMKONDA, WARANGAL, TELANGANA - 506001.
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com